

# కబ్జా కోరల్లో... మేత భూమి



దర్జాగా మేత భూమిని స్వాహా చేసిన స్థానికులు

**కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూమి కబ్జా**

**గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేసిన పట్టించుకోని రెవెన్యూ యంత్రాంగం**

**28 ఎకరాల 31 సెంట్ల ప్రభుత్వ భూమి ఆక్రమణ**

**అటువైపు కన్నెత్తి చూడని రెవెన్యూ శాఖ**

**మేత భూమిని రక్షించాలని ప్రజలు డిమాండ్**

**పెళ్లకూరు మేజర్‌న్యూస్:** ప్రభుత్వ భూములు ఆక్రమించినా అడిగేవారు ఉండరన్న ధీమాతో కబ్జాదారులు పేట్రేగిపోతున్నారు. అధికార, అంగబలమే ఆసరాగా భూములు ఆక్రమించి దర్జాగా కొందరు అక్రమంగా కొందరు పంటలు సాగుచేస్తున్నారు. ప్రభుత్వ భూమిపై ఎవరికీ హక్కులుండవు. అయినా కొందరు అక్రమార్కులు వాటిని చదును చేసుకుంటున్నారు. సుమారు 28 ఎకరాల్లో ఉన్న పచ్చగడ్డిని మేస్తూ వస్తున్నా ఆ పశువులు ఆ అదృష్టంకి దూరమాయ్యాయి. అక్కడే మేస్తూ.. సేదతీరుతూ... కుంటల్లో ఈదూతు... పశువులు పరుగులు తీసే ప్రదేశం నేడు కనుమరుగయ్యే పరిస్థితి వచ్చింది. వివరాల్లోకి వెళితే పెళ్లకూరు మండలం పరిధిలోని రోసనూరు గ్రామ పంచాయతీ రెవెన్యూలోని సర్వే నెంబర్ 276-1 గల 28 ఎకరాల 31 సెంట్లు కోట్లు విలువచేసే మేత పోరంబోకు ప్రభుత్వ భూమిని అదే గ్రామానికి చెందిన కొంతమంది కబ్జాదారుల కోరల్లో చిక్కు కుంది. దీన్ని గ్రామంలోని కొంతమంది ఆక్రమణదారులు చదును చేస్తున్నారు. జేసీబీల ద్వారా మొక్కలు రాళ్లు తీయించి ఈ భూమి మాదేనంటూ రెవెన్యూ శాఖ అధికారులకు సవాలు విసురుతున్నారు. ప్రభుత్వభూమి కనిపిస్తేచాలు గుట్టుచప్పుడు కాకుండా దర్జాగా కబ్జా చేస్తున్నారు. రోసనూరులోని స్థానికులే కాకుండా ఇతరప్రాంతాలకు చెందిన వారు కూడా భూమిని ఆక్రమిస్తున్నారు. ట్రాక్టర్లతో

మిగతా 2లో

# సైబర్ నేరాలపై అప్రమత్తతే... శ్రీరామరక్ష



- సైబర్ నేరాలు అంటే....
- సైబర్ నేరాలు ఎన్నిరకాలు...
- సైబర్ నేరాల నుంచి ఎలా రక్షించుకోవాలి...?
- మానవ తప్పిదంతోనే సైబర్ నేరాలు
- సైబర్ నేరాల గురించి ఫిర్యాదు చేయడం

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:**
ఒకప్పుడు బ్యాంకుకు వెళ్తే గంటల తరబడి వేచి చూడాల్సి వచ్చేది. చెక్కులతో చెల్లింపులకు పది రోజులకు పైగానే పట్టేది. ప్రస్తుత తరానికి కనీసం ఊహకైనా అందని విషయాలివి బ్యాంకుల కంప్యూటరీ కరణతో ఎక్కడి నుంచైనా లావాదేవీలు జరిపేవీలు కలిగింది. డిజిటల్ చెల్లింపులు చాలా సమస్యలకు ముగింపు పలికాయి. నేడు మొబైల్ బ్యాంకింగ్ యూపీఐ చెల్లింపులు సామాన్యులదాకా చేరాయి. ఇలాంటి ప్రయోజనాలతోపాటు ఆన్‌లైన్ మోసాలు అంతకంతకూ పెరిగిపోతున్నాయి. సైబర్ నేరాల కారణంగా గత ఏడాది మనదేశ ప్రజలు రూ.22,842కోట్లు పోగొట్టుకున్నారు. మొబైల్ బ్యాంకింగ్ సేవలు విస్తరించినప్పటి నుంచి డిజిటల్ మోసాలు మరింతగా పెరిగాయి. కేవైసీ వివరాలు పూర్తి చేయాలని, పాన్ నంబర్ ఖాతాలో లేదని, చిరునామా మార్చాలని రకరకాల సాకులతో సైబర్ నేరగాళ్లు మోసాల వల విసురుతున్నారు. ఖాతాదారులకు ఫోన్ చేసి ఓటీపీ నంబర్ చెప్పాలని లేదా వాళ్లు పంపించే లింక్లను క్లిక్ చేయాలంటూ మభ్యపెట్టి కష్టపడి దాచుకున్న డబును క్షణాల్లో కాజేస్తున్నారు. ఈ లావాదేవీల కారణంగా నష్టపోయే వారి విషయంలో బాధ్యత వహించే అంశంపై రిజర్వు బ్యాంకు 2017లో కొన్ని మార్గదర్శకాలు జారీ చేసింది. బ్యాంకుల నిర్వహణ లోపం లేదా నిర్లక్ష్యం కారణంగా ఖాతాదారుడి డబ్బులు

మిగతా 5లో

# తిరుపతిని గ్లోబల్ వెడ్డింగ్ డెస్టినేషన్, మైస్ టూరిజం ప్రాంతంగా అభివృద్ధి చేయాలి

**టూరిజం పెట్టుబడిదారుల సమస్యల పరిష్కారం చేసేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు : జిల్లా కలెక్టర్ డా. వెంకటేశ్వర్**

**టెంపుల్, ఎకో, మైస్ టూరిజం అభివృద్ధికి రూట్ మ్యాప్ రూపొందించాలి : తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు**

**తిరుపతి జిల్లాను పర్యాటక ప్రాంతంగా తీర్చి దిద్దడానికి మంత్రి విశేష కృషి చేస్తున్నారు : ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ**

**తిరుపతి జిల్లాలో టూరిస్ట్‌ల హబ్‌గా శ్రీకాళహస్తిని ప్రథమ స్థానంలో నిలుపుతాము : ఎమ్మెల్యే బొజ్జల సుదీర్ రెడ్డి**



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతిని గ్లోబల్ వెడ్డింగ్ డెస్టినేషన్, మైస్ టూరిజం ప్రాంతంగా అభివృద్ధి చేయాలని, టూరిజం పెట్టుబడిదారుల సమస్యల పరిష్కారం చేసేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుందని జిల్లా కలెక్టర్ డా.వెంకటేశ్వర్ తెలిపారు. శుక్రవారం స్థానిక తాజ్ హోటల్‌లో నిర్వహించిన ప్రాంతీయ పర్యాటక పెట్టుబడుదారుల సమావేశంనకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ అజయ్ జైన్, పర్యాటక శాఖ సిఈఓ, ఎం.డి, ఆమ్రపాలి కాట, కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్, తిరుపతి, సూళ్ళూరుపేట, శ్రీకాళహస్తి ఎమ్మెల్యేలు ఆరణి శ్రీనివాసులు, నెలవల విజయశ్రీ, బొజ్జల సుదీర్ రెడ్డి, గ్రీన్ అండ్ బ్యుటిఫికేషన్ కార్పోరేషన్ చైర్మన్ సుగుణమ్మ, యాదవ కార్పోరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, హ్యాండీ క్రాఫ్ట్ డెవలప్మెంట్ కార్పోరేషన్ చైర్మన్ పసుపులేటి హరిప్రసాద్, టూర్ ఆపరేటర్ అసోసియేషన్ విజయమోహన్, సిఐఐ చైర్మన్ దామోదర్ నాయుడులతో కలిసి ముఖ్యఅతిధిగా ఆంధ్రప్రదేశ్ పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేశ్ పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ కొత్త టూరిజం పాలసీ వచ్చిన తర్వాత టూరిజంకి ఇండస్ట్రీ స్టేటస్ ముఖ్యమంత్రి ఇవ్వడం జరిగిందని, తద్వారా గడచిన 14, 15 నెలల్లో అధిక మొత్తంలో తిరుపతి జిల్లాకు

మిగతా 8లో



# తిరుమలలో శ్రీవారి సేవకుల సేవలు అమోఘం

**కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్**

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమలలోని వివిధ ప్రాంతాల్లో భక్తులకు శ్రీవారి సేవకులు అందిస్తున్న సేవలు అమోఘమని కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ కొనియాడారు. తిరుమలలోని తరిగొండ వెంగ మాంబ అన్నప్రసాద కేంద్రంలో శుక్రవారం ఆమె అన్నప్రసాదం స్వీకరించారు. ముందుగా అన్న ప్రసాద కేంద్రం వద్దకు చేరుకున్న ఆమెకు టీటీడీ బోర్డు సభ్యులు సుచిత్ర ఎల్లా, భాను ప్రకాష్‌రెడ్డి, అదనపు ఈఓ వెంకయ్య చౌదరి స్వాగతం పలికారు. అనంతరం ఆమె భోజనశాల వద్దకు చేరుకుని శ్రీవారి సేవకులతో ముచ్చటించారు. భక్తులకు స్వయంగా అన్న ప్రసాదాలను వడ్డించారు. అన్న ప్రసాదం స్వీకరించిన అనంతరం ఆమె టీటీడీ ఫీడ్‌బ్యాక్ పుస్తకంలో తన అభిప్రాయాన్ని లిఖితపూర్వకంగా తెలియజేశారు. ఇతర భక్తులతో కలిసి అన్న ప్రసాదం స్వీకరించడం హృదయానికి హత్తుకుందన్నారు. అనంతరం ఆమె భక్తులతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈఓలు రాజేంద్ర, భాస్కర్, వీజీఓ సురేంద్ర, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## వైసీపీ దుష్ప్రచారంపై మండిపడ్డ బోర్డు సభ్యులు

**తిరుమల, మేజర్‌న్యూస్:** అసత్య ప్రచారం చేయడంలో వైసీపీ ముందజలో ఉందని టీటీడీ



పాలకమండలి సభ్యులు భానుప్రకాష్ రెడ్డి మండిపడ్డారు. ఆలయం వెలుపల ఆయన మీడియాతో మాట్లాడుతూ వైసీపీ, భూమన కరుణాకర్ రెడ్డి పై ఫైర్ అయ్యారు. కలియుగ ప్రత్యక్ష దైవం వేంకటేశ్వరస్వామి పట్ల, తిరుమల క్షేత్రం పట్ల, ఆచార వ్యవహారాల పట్ల ఉద్దేశపూర్వకంగా తప్పుడు మాటలు మాట్లాడు తున్నారని విమర్శించారు. తప్పులు చేసి ఉంటే మా దృష్టికి తీసుకొస్తే సారి చేసుకుంటామని చెప్పిన ఆయన తప్పుడు మాటలు మాట్లాడడం మంచిదికాదన్నారు. చంద్రగ్రహణం రోజు ఆలయ గేట్లు మూసిన తరువాత టీటీడీ సిబ్బంది తాళాలు వేశాక ఛైర్మన్ సైన్యం వద్ద టీటీడీ తాళాలు ఉన్నాయని అబద్ద ప్రచారాన్ని సోషల్ మీడియా ద్వారా చేయడం దారుణమన్నారు. కరుణాకర్ రెడ్డి గతంలో రెండు సార్లు టీటీడీ ఛైర్మన్‌గా, మూడు సార్లు సభ్యులుగా పని చేసారని గుర్తు చేశారు. బండి తాళాలకు.. గుడి తాళాలకు తేడా తెలియదా మీకు అంటూ ప్రశ్నించారు. శ్యాం నాయుడి బండి తాళాలు అవి, గతంలో కూడా ఫొటోలు తీసుకున్నారని గుర్తు చేశారు. ఈ విషయాన్ని టీటీడీ ఛైర్మన్ దృష్టి కి తీసుకెళ్ళామని భవిష్యత్తులో ఇలాంటి అసత్య ప్రచారాలు చేస్తే క్రిమినల్ చర్యలు తీసుకునే నిర్ణయం రాబోయే బోర్డులో తీర్మానం చేయనున్నట్లు తెలిపారు. అందరికి సహాయ సహకా రాలు అందించాలని మేము గతంలో పోరాటాలు చేశామని, అవి కోర్టులో స్వామి వారి భక్తులకు అనుకూలంగా తీర్పు వచ్చాయన్నారు. మీరు చేసే ఆరోపణల్లో ఒక్కటైన నిజం ఉందా అని ప్రశ్నించారు. తప్పుడు ప్రచారాలు చేస్తే చర్యలు తీవ్రంగా ఉంటాయన్నారు.

## పరమేశ్వరుని సేవలో ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా నరసన్నపేట శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి, కుటుంబ సభ్యులతో కలిసి శుక్ర వారం శ్రీకాళహస్తీశ్వరస్వామిని దర్శించుకున్నా రు. ఆలయ అధికారులు వారికి ఆలయ సంప్రదాయం ప్రకారం సాదరంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. స్వామి అమ్మ వార్లను దర్శించుకున్న అనంతరం స్వామి అమ్మవార్ల చిత్రపటం, శేషవస్త్రాలు, తీర్థ ప్రసాదాలు, వేదపండితుల ఆశీర్వచనం అందిం చారు. కార్యక్రమంలో ఆలయ ఇన్స్పెక్టర్ వెంకటస్వామి, ఏపీఆర్వో కిరణ్ రెడ్డి పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి పర్యటనలో తగిన జాగ్రత్తలు వహించండి: కలెక్టర్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సెప్టెంబర్ 14 వ తేదీన తిరుపతి "మహిళా సాధికారతపై పార్లమెంటుశాసనసభ కమిటీల జాతీయ సదస్సు" లో పాల్గొననున్న నేపథ్యంలో సీఎం పర్యటనలో చిన్నపాటి లోపాలకు కూడా తావివ్వరాదని తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం (ముందస్తు భద్రత లైజన్) భాగంగా తిరుపతి కల్లెక్టరేట్ జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు, సంబంధిత అధికారులతో సిఎం పర్యటన భద్రత ఏర్పాట్లపై సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటన ఈనెల సెప్టెంబర్ 14న ఉదయం విజయవాడ నుండి హెలికాప్టర్ ద్వారా తిరుపతి తాజ్ హోటల్ సమీపంలోని హెలిప్యాడ్ చేరుకొని శ్రీ కన్వెన్షన్ హాల్ నందుజరుగు ప్రైవేట్ కార్యక్రమానికి హాజరౌతారు. అనంతరం తిరుచానూరు బైపాస్ నందు గల రాహుల్ కన్వెన్షన్ హాల్‌లో జరుగు "మహిళా సాధికారతపై పార్లమెంటు, శాసన సభ కమిటీల జాతీయ సదస్సు" ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొంటా రన్నారు. కార్యక్రమ అనంతరం తిరుగుప్రయాణం కానున్నారన్నారు. సమావేశం అనంతరం ముఖ్యమంత్రి పర్యటించు హెలిప్యాడ్, శ్రీ కన్వెన్షన్ హాల్, రాహుల్ కన్వెన్షన్ హాల్, ప్రదేశాలలో జిల్లా కలెక్టర్, ఎస్పి హర్షవర్ధన్ రాజు నగరపాలక కమీషనర్ నారపురెడ్డి మౌర్య సంబంధిత అధికారులతో కలిసి పర్యటించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ రవి మనోహరాచారి, తిరుపతి ఆర్డీవో రామ్మోహన్, జిల్లా వైద్య శాఖాధికారి బాలకృష్ణ నాయక్, ఏపిఎస్పిడిసిఎల్ ఎస్ఈ సురేంద్ర నాయుడు, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి రమణయ్య, ఆర్ అండ్ బి అధికారులు, సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## మేము మత్తు పదార్థాలకు దూరంగా ఉంటాం

**చిత్తూరుఅర్బన్ మేజర్‌న్యూస్:** చిత్తూరు నగరంలోని మున్సిపల్ హై స్కూల్ నందు శుక్రవారం



"సే నో టూ ఆల్కహాల్ అండ్ డ్రగ్స్, హరాస్మెం ట్, బ్యాడ్ హ్యాబిట్స్ – సే ఎస్ టూ ఏ బ్రైట్ ఫ్యూచర్‌పేరిట ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు మత్తు పదార్థాల దుష్ప్రభావాలు, చెడు అలవాట్ల వలన కలిగే నష్టాలు, లైంగిక వేధింపులపై అవగాహన కల్పిస్తూ ఒక మంచి భవిష్యత్తు కోసం సత్ప్రవర్తన అవసరాన్ని వివరించారు. ముఖ్యఅతిథులుగా ఒకటవ పట్టణ ఏఎస్ఐ శ్రీదేవి, జిల్లా మెంటల్ హెల్త్‌కౌన్సిలర్ శీలా పాల్గొన్నారు. విద్యార్థులకు సంబోధిస్తూ ఏఎస్ఐ శ్రీదేవి మాట్లాడుతూ యువతలో పెరుగుతున్న మద్యపానం, మాదకద్రవ్యాల వాడకం, వేధింపులు వంటి అంశాలు భవిష్యత్తును చెడగొడతాయని హెచ్చరించారు. జిల్లా మెంటల్‌హెల్త్ కౌన్సిలర్ శీలా మాట్లాడు తూ మాదకద్రవ్యాలు, మద్యపానం వలన మానసిక ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయని, విద్యార్థులు ఈ వలలో పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ విద్య, ఏఎన్ఎం అరుణ, స్కూల్ ఇన్‌ఛార్జి కందస్వామి పాల్గొన్నారు. విద్యార్థులు మేము మత్తు పదార్థాలకు దూరంగా ఉంటాం, చెడుఅలవాట్లను వదిలేస్తామని ప్రమాణం చేశారు.

## కబ్జా కోరల్లో మేత భూమి

(మొదటిపేజీ తరువాయి)

చదును చేసి ప్రభుత్వ భూమిలో సాగుకి సిద్ధం అవుతున్నారు. ఈ విషయమై గ్రామస్తులు స్థానిక రెవిన్యూ



కార్యాలయంలో గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేయగా పట్టించుకొనే నాథుడే లేరు.సర్వే నెంబర్ 276-1 గల 28 ఎకరాల 31 సెంట్లు కోట్లు విలువ చేసే మేత పోరంబోకు ప్రభుత్వ భూమి ఆక్రమణలో ఉంటే అటువైపు రెవిన్యూ శాఖ అధికారులు కన్నెత్తి చూడటం లేదు.ప్రభుత్వ భూముల ఆక్రమణలకు అంతేలేకుండా పోతుందనడానికి ఇది ఒక ఉదాహరణ. దీనివల్ల గ్రామంలోని రైతులు తమ పశువులకు ఎక్కడ మేత దొరకడంలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు స్పందించి రోసనూరు రెవిన్యూలో అక్రమణ కు గురైన మేత పోరుంబోకు భూమిని కాపాడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

**ఆక్రమణ దారులపై చర్యలు తీసుకుంటాం: సి. హెచ్.హరికృష్ణ, తహసీల్దార్....** మండలంలోని రోసనూరు గ్రామ రెవిన్యూ పరిధిలోని



సర్వే నెంబర్ 276- 1 గల 28 ఎకరాల ప్రభు త్వ భూమి ఆక్రమణకు గురైందని ఫిర్యాదులు వస్తున్నాయి. ఈ భూమిని సమగ్రంగా సర్వే చేపించి ఆక్రమణ నిజం అని రుజుఐతే ఆక్రమణ దారులపై చర్యలు తీసుకుంటాం. హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేస్తాం.

## సెక్సువల్ హరాస్‌మెంట్ కమిటీ ఏర్పాటు

**చిత్తూర్ బ్యూరో, మేజర్‌న్యూస్:** జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో కీచక ఉద్యోగి అనే కథనాన్ని నేటిదినపత్రిక సూర్య శుక్రవారం ప్రచురించడంతో సూర్య వార్తకు స్పందిం చిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ సుధారాణి కీచక ఉద్యోగిపై విచారణ నిమిత్తం అలాగే మహిళా ఉద్యోగుల హరాస్మెంట్ పై ఓ ప్రత్యేక కమిటీని వేయడం జరిగింది. సూర్య దినపత్రిక కథనానికి స్పందించిన ఆమె ఆ పత్రికలో వచ్చిన సంబంధిత ఉద్యోగి ఎవరు ఆ ఉద్యోగి గతంలో ఎక్కడ పనిచేశారు అక్కడ ఎలాంటి విధులు నిర్వహించాడు అనే కాకుండా జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో మహిళా సిబ్బంది వేధించడం పై సెక్సువల్ హరాస్మెంట్ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ జిల్లా వ్యాప్తంగా వైద్యానికి శాఖలో పనిచేస్తున్న మహిళలపై జరుగుతూ ఉన్నట్లు వస్తున్న ఆరోపణలపై విచారణ జరిపి నిజం వారం రోజులలోగా నివేదిక రూపంలో అందించ వలసి ఉంటుంది. జిల్లా వైజాగ శాఖ అధికారి ఏర్పాటుచేసిన సెక్సువల్ అపార్ట్మెంట్ కమిటీ నందు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, అడిషనల్, డిఆర్డిఏ పిడి శ్రీదేవి, ఐసిడిఎస్ పిడి, జిల్లా ప్రోగ్రాం మేనేజ్మెంట్ అధికారి, జిల్లా వ్యాధి నిరోధక టీకాలు అధికారులను సభ్యులుగా నియమించడం జరిగింది. ఏది ఏమైనా సూర్య నేటి తెలుగు దినపత్రికలో ప్రచురితమైన వార్తకు స్పందించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అవినీతి కీచక సిబ్బందిపై నిజ నిజాలను తేల్చనున్నారు.

## నారా లోకేష్ బాధ్యతగా వ్యవహరించారు

### నేపాల్ నుంచి తెలుగువారిని సురక్షితంగా ఏపీకి రప్పించారు

**చిత్తూరుప్రతినిధి, మేజర్‌న్యూస్:** ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తాన్ని అందించడంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు సాటెవ్వరూ లేరని కొనియాడారు. చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు నేపాల్లో నెలకొన్న విధ్వంసకాండ, అల్లర్ల నేపథ్యంలో.., అక్కడ చిక్కుకున్న తెలుగువారిని ఆంధ్రప్రదేశ్‌కు సురక్షితంగా రప్పిం చడంకోసం లోకేష్ తీసుకున్న చొరవ అభినందనీయమన్నారు. తండ్రికితగ్గ తనయుడిగా ఆయన బాధ్యతతో వ్యవహరించడం వల్లే ప్రవాసాంధ్రులు క్షేమంగా భారతావనికి చేరుకోగలిగారని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ తెలిపారు.నేపాల్లో నెలకొన్న ఉద్రిక్తతలు.. అలజడుల నేపథ్యంలో అక్కడున్న తెలుగు వారిని ఏపీకి తీసుకొచ్చేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు చేపట్టిన ఆపరేషన్ సక్సెస్ అవడంపై చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు గురువారం హర్షం వ్యక్తం చేశారు. తెలుగు వారి పట్ల లోకేష్‌కు ఉన్న చిత్తశుద్ధికి ఇదో నిదర్శనం అన్నారు. జవాబుదారీగా ఎలా ఉండాలో ఆయన నిరూపించారని తెలిపారు. కష్టాల్లో ఉన్న ప్రజలకు.. అండగా ఎలా నిలబడాలో చేతల్లో చేసి చూపారని మంత్రి నారా లోకేష్ బాబు చిత్తశుద్ధిని ప్రశంసించారు.



## గుడ్ టచ్-బ్యాడ్ టచ్‌పై బాలికలకు అవగాహన

వెదురుకుప్పం, మేజర్ న్యూస్: గుడ్ టచ్-బ్యాడ్ టచ్ పై ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సూపర్వైజర్ శకుంతల ఆధ్వర్యంలో శుక్రవారం వెదురుకుప్పం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలికలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్వైజర్ శకుంతల మాట్లాడుతూ బాలికలపై జరుగుతున్న అఘాయిత్యాలను దృష్టిలో ఉంచుకొని భవిష్యత్తులో వాటిని ఎదుర్కొనే పరిస్థితుల గురించి వివరించారు. టోల్ ఫ్రీ నెంబర్ 112 గురించి వివ రించారు. కార్యక్ర మంలో ఉపాధ్యా యులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వండి

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** అధికారులు ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని మేయర్ ఎస్ అముద చెప్పారు. శుక్రవారం లక్ష్మీ నగర్ కాలనీలోని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ వారి కార్యాలయం ప్రజాదర్బార్ లో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వివిధ సమస్యలపై ప్రజలు సమర్పించిన వినతులను కమిషనర్ పి నరసింహ ప్రసాద్ పరిశీలించారు. సంబంధిత అధికారులతో అక్కడికక్కడే మాట్లాడి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. నాన్ ఫైనాన్షియల్ సమస్యలను వేగంగా పూర్తి చేయాలన్నారు. ఆర్థికపరమైన సమస్యలకు సంబంధించి సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేసి నివేదికలు ఇవ్వాలన్నారు. శుక్రవారం నాటి కార్యక్రమంలో మొత్తం 25 వినతులు అందాయి. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, చిత్తూరు



రూరల్ ఎంపీడీవో శ్రీనివాసులు, ఎంఈ వెంకటరామి రెడ్డి, ఎంహెచ్వో డా.పి.లోకేష్, డీటీ ఇబ్రహీం, హౌసింగ్ డీఈ శ్రీధర్, రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ చైర్మన్ త్యాగరాజులు, టౌన్ బ్యాంక్ చైర్మన్ కె.రమేష్ నాయుడు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మట్టి నమూనాల సేకరణపై శిక్షణ

**వాకాడు, మేజర్‌న్యూస్:** పీఎంఆర్కే వీవై పథకం కింద వాకాడు ఎస్సీ బాలుర గురుకుల జూనియర్ కళాశాల నందు స్కూల్ సాయిల్ హెల్త్ ప్రోగ్రామ్ కింద 8, 9 తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులకు మట్టి నమూనాల సేకరణపై అవగాహన శిక్షణ కార్యక్రమం సాయిల్ టెస్టింగ్ లాబరేటరీ తిరుపతి చెందిన వ్యవసాయ అధికారులచే నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు మట్టి నమూనాలు తీసే పద్ధతిని సిద్ధాంతపరంగా వివరించి, ప్రయోగాత్మకంగా డిమాంస్ట్రేషన్ ఎస్‌టిఎల్‌ఎ ఏఓలు అయిన వై.సుధా, పరమేశ్వరి వారిచే విద్యార్థులకు చూపించడమైనది. ఈ కార్యక్రమంనకు జిల్లా వనరుల కేంద్రం సహాయ సంచాలకులు శ్రీనివాస్, సాయిల్ కన్సర్వేషన్ వ్యవసాయ అధికారి చక్రవర్తి, కె.వికె సైంటిస్ట్ రాజీవని, వాకాడు మండల వ్యవసాయ అధికారిణి ఎ.దీప, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ కిషోర్ బాబు, ఇంచార్జ్ హెచ్‌ఎం వెంకయ్య, సైన్స్ టీచర్ దేవదాసు, పాల్గొని ఈ శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగిందన్నారు.



## మహిళా వర్సిటీలో ప్రీ-రిపబ్లిక్ డే పరేడ్ ఎంపికలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో ఎన్.ఎస్.ఎస్, వాలంటీర్లకు ప్రీ-రిపబ్లిక్ డే పరేడ్ క్యాంప్ ఎంపికలు శుక్రవారం వర్సిటీ మైదానంలో నిర్వహించారు. ఇందులో 60మంది విద్యార్థులు ఎంపికయ్యారు. హైదరాబాద్ ప్రాంతీయ డైరెక్టర్ ఎం.రామకృష్ణ, వాలంటీర్లను ఉద్దేశించి ప్రసంగించారు. కేంద్ర యువజన వ్యవహారాలు క్రీడల మంత్రిత్వ శాఖ కీలకపాత్ర గురించి ఎంపికైన వారికి అవగాహన కల్పించి ప్రతిష్టాత్మక శిబిరానికి ప్రమాణాలను తెలియజేశారు. ఎపి సెక్రటేరియట్‌లోని ఉన్నత విద్యాశాఖ రాష్ట్ర ఎన్.ఎస్.ఎస్ అధికారి డాక్టర్ ఎం.సుధాకర్ వాలంటీర్లను చురుకుగా నిబద్ధతతో ఉండాలని ప్రోత్సహించారు. ప్రొఫెసర్ సారా సరోజిని, విశ్వవిద్యాలయ ప్రాంగణంలో ఖేలో ఇండియా మద్దతుతో నిర్మించిన జిమ్ సౌకర్యాలను ఫిట్‌నెస్ కోసం సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని వాలంటీర్లను కోరారు. కొత్తగా ఎంపికైన అభ్యర్థులకు శిక్షణ ఇవ్వడానికి ఆర్.డి అభ్యర్థి ఎస్.హీన తన సేవలను స్వచ్ఛందంగా అందించేందుకు ముందుకు వచ్చారు. ఇందులో హైదరాబాద్ ప్రాంతీయ డైరెక్టర్ వ్యక్తిగత కార్యదర్శి సంజయ్, ప్రొఫెసర్ ఐ.వి.లలిత కుమారి పాల్గొన్నారు.



## పర్యాటక శాఖ మంత్రిని కలిసిన గంగమ్మ ఆలయ చైర్మన్

**తిరుపతి, మేజర్‌న్యూస్:** తిరుపతి పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్‌ను తాతయ్యగుంట గంగమ్మ ఆలయ చైర్మన్ నైనార్ మహేష్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. శుక్రవారం నగరంలోని ఒక ప్రైవేటు హోటల్లో జరిగిన పర్యాటక శాఖ కార్యక్రమానికి విచ్చేసిన మంత్రిని నైనార్ మహేష్ యాదవ్ కలసి శాలువతో ఘనంగా పూల బొకేను అందజేశారు. మహేష్‌యాదవ్‌తో పాటు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, జనసేన పార్టీ నగర అధ్యక్షులు రాజారెడ్డి, గంగమ్మ గుడి ఆలయ పాలకమండలి సభ్యులు వినుకొండ లక్ష్మణరావు మంత్రిని కలిసిన వారిలో ఉన్నారు.



## పశు గణాభివృద్ధి సంస్థ డైరెక్టర్‌కు అభినందనలు

**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** ఏపీ పశుగణాభివృద్ధి సంస్థ డైరెక్టర్‌గా ఎంపికైన గుండాల లీలావతికి సర్వత్రా అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. శుక్రవారం ఉదయం స్త్రీ శిశు సంక్షేమశాఖ అధికారులు మెహబూబి (సిడిపిఓ) సూపర్‌వైజర్ రేణుకమ్మ కార్యకర్తలు పెంచలమ్మ, ఇందిర తదితరులు కలసి లీలావతిని ఘనంగా సన్మానించారు. అదే విదంగా పశుసంవర్ధక శాఖ వైద్యులు డాక్టర్ మమత, స్వప్నలు కలసి అభినందించారు.



## బాలలు హక్కులుపై అవగాహన

**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** మండలంలోని పాపానాయుడుపేట క్లస్టర్ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మిషన్‌శక్తి సంకల్పపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ అనితవాణి పాపానాయుడుపేట జూనియర్ కళాశాలలో విద్యార్థులకు బాలలు హక్కులు, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి, జీవన నైపుణ్యాలలో భాగంగా స్వీయసంరక్షణ అంశాలు గురించి అవగాహ న కల్పించారు. పిల్లలందరూ భవిష్యత్తు లక్ష్యంపైన ఈ రోజు నుండి సంకల్పం చేసుకొని దానికి సరిపోయేలాగా రోజువారి ప్రణాళికను తయారు చేసుకుని పాటించాలని తెలియ జేశారు. కిషోర్ బాలికలకు కిషోర్ వికాసం ద్వారా నిర్వహిస్తున్న కార్యక్రమాల గురించి కిషోర్ బాలికల సంఘం పోషకాహారం జీవన నైపుణ్యాలు మొదలగు అంశాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం మారయ్య, కళాశాల ప్రిన్సిపల్ జి.ప్రభాకర్ రెడ్డి నోడల్ ఆఫీసర్ ఉమా, అంగన్వాడి టీచర్లు శంషాబాద్, గోవిందమ్మ, శారదమ్మ పాల్గొన్నారు.



## పౌష్టికాహారం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించాలి : సీడీపీఓ

**గూడూరు మేజర్‌న్యూస్:** కిశోరి బాలికల్లో పౌష్టికాహార లోపంతో సంబంవించే ఇబ్బందులు ఆరోగ్య సమస్యలపై ఐసిడిఎస్ సిడిపిఓ మెహబూబి ఆద్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం ఉదయం నెలబల్లి రెట్టపల్లి గ్రామంలోని ఉన్నత పాఠశాలలో "మిషన్‌శక్తిసంకల్ప్‌పై ఐసీడీఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో నిర్వహించారు. విద్యార్థులకు పోషకాహార, పరిరక్షణ, ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ చిల్లకూరు సెక్టార్ సూపర్ వైజర్ రేణుకమ్మ మాట్లాడుతూ విద్యార్థులకు ఆరోగ్య చైతన్యం వారి పరిరక్షణ, బాల్య వివాహలు, పోషకాహారాలు గురించి అవగాహన కల్పించారు. కిశోరి బాలికలకు బాల్య వివాహాలు వాటి అనర్థాలపై ఐసిడిఎస్ ఆద్వర్యంలో పలు ఉన్నత పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. 18 సంవత్సరాలు నిండక మునుపు వివాహం చేయరాదని దీని కారణంగా రక్త హీనత, తల్లి బిడ్డ ఆరోగ్యం ప్రమాదంలో పడే అవకాశం ఉందని తెలిపారు. అదే విధంగా ఉన్నత పాఠశాలలో మిషన్ శక్తి సంకల్ప్ కార్యక్రమాల్లో భాగంగా పిల్లలకు హక్కులు, మంచి స్పర్శ, చెడు స్పర్శ, స్వీయ సంరక్షణ, మొడలగు అంశాలపై అవగామన కల్పించారు. చిన్నారులు ఒక లక్ష్యంతో చదువు కొనసాగించాలని సంకల్పం తీసుకోవాలన్నారు. కిషోర్‌బాలికలకు కిషోర్‌వికాసం ద్వారా నిర్వహిస్తున్న కార్యక్రమాలను వివరించారు. గూడూరు మండలం చెన్నూరు ఉన్నత పాఠశాల విద్యార్థినిలకు పౌష్టికాహారం పరిరక్షణ, బాల్యవివాహాలు నివారణ, ఆరోగ్య చైతన్యం లాంటి పలు అంశాలపై అవగాహన కలిగి ఉండాలని ఐసిడిఎస్ చెన్నూర్ సెక్టార్ సూపర్వైజర్ శివజ్యోతి పేర్కొన్నారు. మిషన్ శక్తి సంకల్ప కార్యక్రమంపై గూడూరు అర్బన్ ఐసిడిఎస్ సిడిపిఓ ఆధ్వర్యంలో చెన్నూరు బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థినులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మమోలా, విద్యార్థినులు పాల్గొన్నారు.



## మా భూములకు పరిహారం ఇప్పించండి

**గూడూరు, మేజర్‌న్యూస్:** జిందాల్(కినెటా) పరిశ్రకు కేటాయిచిన తమ భూములకు పరిహారం ఇప్పించాలని మన్నేగుంట గ్రామస్తులు ఎంఎల్‌ఏ డాక్టర్ పాశిం సునీల్‌కుమార్‌కు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఉదయం ఎమ్మెల్యే నివాసం వద్దకు వచ్చిన గ్రామస్తులతో చర్చించారు. ఎంఎల్‌ఏ మాట్లాడుతూ పరిశ్రమకు కేటాయించిన భూములకు పరిహారంపై అధికారులతో చర్చించి నిర్వాశితులకు అందాల్సిన పరిహారం బకాయిలు ఇప్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో సర్పంచ్ ఏడుకొండలు, దేశం నాయకులు గ్రామస్తులు ఉన్నారు.



## ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి

**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** ఉపాధ్యాయుల దీర్ఘకాలిక సమస్యలను వెంటనే పరిస్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఎపిటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి వరప్రసాద్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిలర్ సుబ్రహ్మణ్యం రాజు చిల్లకూరు మండల ప్రధాన కార్యదర్శి వరప్రసాద్ అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాసులు జిల్లా కౌన్సిలర్లు రాజశేఖర్, వెంకట్రావు, శ్రీధర్‌బాబు, మండల ఏపీటీఎఫ్ కార్యకర్తలు పాల్గొన్నారు.



## జీవన ఎరువుల ప్రాముఖ్యతపై అవగాహన

**వాకాడు, మేజర్‌న్యూస్:** మండలంలోని నెల్లిపూడి గ్రామంలో నానో యూరియా, జీవన ఎరువుల ప్రాముఖ్యత గురించి రైతులకు వాకాడు అగ్రికల్ అధికారి దీప అవగాహన కల్పించారు. దీనికి సంబంధించి రైతులతో మానవహారంగా ఏర్పడి ఏఓ అధికారిణి దీప వివరించారు.



## వేడుకగా సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వసంతోత్సవం

**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని మల్లాంలోని వళ్ళీ, దేవసేనా సమేత స్వయంభువు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం వసంతోత్సవాన్ని వేడుకగా నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ కామిరెడ్డి మునిశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో దేవుళ్ళ ఉత్సవమూర్తులను ఆలయ ప్రాంగణంలో, మల్లాంపుర వీధుల్లో అలంకార శోభితంగా ఊరేగించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు, కార్యక్రమాలు నిర్వహించారు. వళ్ళీ,దేవసేనా సమేతుడైన సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఊరేగగా వేలాదిగా తరలివచ్చిన భక్తులు ఒకరిపై ఒకరు రంగులు, నీళ్లు చల్లుకుంటూ ఉత్సాహంగా పాల్గొన్నారు. పాటలు, కోలాటాలు, నృత్యాలతో మల్లాం ఆలయం మార్మోగింది. భక్తులకు ఆలయ కమిటీ నిర్వాహకులు తీర్థప్రసాదాలు పంచిపెట్టారు.

**భక్తిశ్రద్ధలతో ధ్వజ అవరోహణ....** శుక్రవారం సాయంత్రం 8 గంట లకు ధ్వజావరోహణ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. బ్రహ్మోత్సవాలలో ధ్వజారోహణ సందర్భంగా సంతానం కలుగు తుందన్న నమ్మకంతో కొడి ముద్దను స్వీకరించిన దంపతులు ధ్వజ అవరోహణ రోజును కూడా కోడి ముద్దను ప్రసాదంగా స్వీకరించి దేవస్థానంలో నిద్ర చేయాలన్న నియమంతో దంపతులు పలువురు తరలివచ్చారు. విచ్చేసిన జంటలకు కొడి ముద్దను పంచిపెట్టారు. విచ్చేసిన భక్తులకు మధ్యాహ్నం అన్నదానం, రాత్రికి అల్పాహారాన్ని ఆలయ కమిటీ నిర్వాహకులు ఏర్పాటు చేశారు.





## టెన్నికాయిట్ జట్లకు విజయోస్తు

**గూడూరు, మేజర్‌న్యూస్:** 49వ టెన్నికాయిట్ రాష్ట్ర స్థాయి లిసీనియర్ బాలబాలికల పోటీలకు జిల్లా నుంచి సభ్యుల బయలు దేరి వెళ్ఆరు. శుక్రవారం ఉదయం పోటీలు జరిగే ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా మండపేటకు బయలుదేరిన తిరుపతి జిల్లా టెన్నికాయిట్ జట్టుకు జిల్లా టెన్నికాయిట్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ బండి శ్యామసుందరరావు శుభాకాంక్షలు తెలుపుతూ విజయం సాధించాలని ఆకాంక్షించారు. జాతీయ పోటీలకు ఎంపికైన వాళ్లు జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కోటేశ్వర రావు, మల్లిఖార్జున పాల్గొన్నారు.



APIIC
ANDHRA PRADESH INDUSTRIAL INFRASTRUCTURE CORPORATION LTD.
(A Govt. of Andhra Pradesh Undertaking) O/o Zonal Office, APIIC Ltd., Padmavathi Nilayam, 7th floor, Room No.701 to 710, Tiruchanur- 517 503 email : zm.tir.apiic@nic.in. Cell : 9848933879

'e' PROCUREMENT TENDER NOTICE
Tender Notice No.10.11.12 & 13/ZM-TPT/APIIC/2025-26, Dt:-12.09.2025
Zonal Manager, APIIC Limited, Tirupati invites bids for the following works:

**10.Name of the work:** Providing intensive patch work, jungle clearance to internal roads at Industrial park Gajulamandyam, Renigunta Mandal, Tirupati District under IALA for the year 2025-26 (1st Phase) (2nd call) **ECV:-31,55,911.00.**
**Bid download starts date: 13.09.2025 at 03.00 PM,**
**Last date for submission of bids : 20.09.2025 up to 03.30 PM**

**11.Name of the work :** Providing intensive patch work of internal roads near Vijaya Granites at Industrial park Gajulamandyam, Renigunta Mandal, Tirupati District under IALA for the year 2025-26 (IInd Phase) **ECV:- 31,93,107.00**

**12.Name of the work :** Providing intensive patch work of internal roads at Industrial park Tirupati, Renigunta Mandal, Tirupati District under IALA for the year 2025-26. **ECV:- 31,92,363.00.**

**13. Name of the work :** Providing intensive patch work of internal roads at Industrial Developmental Area- Tirupati, Renigunta Mandal, Tirupati District under IALA for the year 2025-26. **ECV:-9,09,017.00**
**For No.11,12,13 Bid download starts date: 13.09.2025 at 03.00 PM,**
**Last date for submission of bids : 27.09.2025 up to 03.30 PM**

The details of tender notice and bid documents can be downloaded from website www.apeprocurement.gov.in

Sd/- ZONAL MANAGER, APIIC LTD., TIRUPATI

# అర్హత కలిగిన విభిన్న ప్రతిభావంతులకు ఎన్టీఆర్ సామాజిక భద్రత పెన్షన్ అందజేయడం జరుగుతుంది

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** అర్హత కలిగిన విభిన్న ప్రతిభావంతులు, ప్రతి ఒక్కరికిఎన్టీఆర్ సామాజిక భద్రత పెన్షన్ అందజేయడం జరుగుతుంది అని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్లోని పి జిఆర్ఎస్ సమావేశ మందిరంలో, జిల్లా కలెక్టర్ అధ్యక్షతన దివ్యాంగులకు గ్రీవెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ పిడి శ్రీదేవి, డిఎంహెచ్ఓ సుధారాణి, డిసిహెచ్ఎస్ డాక్టర్ పద్మాంజలి, తదితరులు పాల్గొన్నారు. కొందరు దివ్యాంగులు మాట్లాడుతూ అన్ని అర్హతలు ఉన్నప్పటికీ దివ్యాంగులు కాదని అనర్హత వేటు వేయడం జరిగిందని, శారీరక వైకల్యం ఉన్నప్పటికీ గంటలకు కొద్ది వెరిఫికేషన్ ప్రక్రియ వైద్య బృందం చేపట్టడం జరిగిందని తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం సమాజంలోని అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధికి కట్టుబడి ఉంది. పూర్తిగా వికలాంగులకు ఇచ్చే పింఛన్ రూ. 5,000 నుండి రూ. 15 వేల పెంపు జరిగిందని తెలిపారు. త్వరలో రీ అసైన్మెంట్ కేంద్రాల ద్వారా ప్రత్యేక వైద్య బృందాల ద్వారా ఆరోగ్య పింఛన్లను పింఛనుదారులు సదరన్ క్యాంపు ద్వారాజిల్లాలో వికలాంగుల పెన్షన్లకు సంబంధించిన కార్యక్రమం చేపట్టడం జరుగుతున్నదని, అందులో భాగంగా పెన్షన్ దారుల వివరాలను అర్హతను పరిశీలించడం జరుగుతుందన్నారు. అనంతరం మీడియా ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి అసెస్మెంట్ సెంటర్ ద్వారా డిఆర్‌డిఏ సిబ్బంది, ఫోటోగ్రాఫర్, వీడియో గ్రాఫర్ ఖచ్చితంగా ఉండే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. వికలాంగుల పెన్షన్‌ల తగ్గింపు, తొలగింపుపై ఆందోళన చెందవద్దురీ అసెస్మెంట్ ద్వారా అర్హతను నిర్ధారిస్తారని, రీ అసెస్మెంట్‌కు సుమారు 4 వేల దరఖాస్తుల స్వీకరణ గత నెల వికలాంగుల పెన్షన్ అర్హతపై అసెస్మెంట్ నిర్వహించి అర్హత లేని వారికి నోటీస్‌లు ఇచ్చారన్నారు. అర్హత కలిగి ఉండి పెన్షన్ కోల్పోయారని, మరొక సారి పరిశీలించాలని వికలాంగుల అసోసియేషన్ వారు కోరారని, ఆ మేరకు రీ అసెస్మెంట్ చేస్తామన్నారు. ఇందుకు సంబంధించి ప్రత్యేక గ్రీవెన్స్ ద్వారా సుమారు 4వేల మంది దరఖాస్తులు సమర్పించారన్నారు. వారందరికీ రీ అసెస్మెంట్ సెంటర్‌లో అర్హత పరీక్షలు నిర్వహిస్తారని, ఒక్కొక సెంటర్‌లో డిఆర్‌డిఏ నుండి ఒక అధికారిని నియమిస్తామన్నారు. అర్హత పరీక్షల్లో అవకతవకలు జరుగుతున్నాయని, వచ్చిన ఫిర్యాదుల మేరకు పారదర్శకంగా నిర్వహించడానికి డాక్టర్‌తో పాటు ఆసుపత్రి సూపరింటెండెంట్ కూడా ధృవీకరణ పత్రంపై సంతకాలు చేస్తారన్నారు. అంగవైకల్యం ఉన్న శాతం ప్రకారం వికలాంగులకు శాతం నిర్ధారించడం జరుగుతుందన్నారు. అవసరమైతే వీడియోగ్రఫీ నిర్వహించి ప్రక్రియను పరిశీలించడం జరుగుతుందన్నారు. రీ అసెస్మెంట్ సెంటర్‌లో ఒక ఆర్థోపెడిక్ డాక్టర్ ను ఉండేలా చూస్తామన్నారు. అర్హత కలిగిన విభిన్న ప్రతిభావంతులు కలవర పడవద్దని నిజమైన అర్హత ఉన్న వారికి ప్రభుత్వ నిబంధనల మేరకు పెన్షన్ మంజూరు చేయడం జరుగుతుందన్నారు.







## ప్రతి మహిళ ఒక శక్తిగా ఎదగాలి-ఎమ్మెల్యే థామస్

**- రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్న కూటమి ప్రభుత్వం**
**- 61.95 కోట్ల రూపాయల చెక్కును అందజేసిన ఎమ్మెల్యే**

~~వెదురుకుప్పం, మేజర్ న్యూస్: ప్రతి మహిళ ఒక శక్తిగా ఎదిగి తమ~~ కుటుంబాలను పోషించుకోవాలన్నదే కూటమి ప్రభుత్వం యొక్క ప్రధాన ఉద్దేశమని ప్రభుత్వ విప్ థామస్ అన్నారు. శుక్రవారం వెదురుకుప్పం వెలుగు కార్యాలయం ఆవరణంలో నియోజకవర్గంలోని ఆరు మండలాల మహిళా సమైక్య సంఘాలకు నిర్వహించిన రుణ మేళా కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. ప్రతి మహిళ ఆర్థికంగా ఎదిగినప్పుడే కుటుంబాలు ఆర్థికంగా నిల తొక్కుకుంటాయని భావించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆనాడే డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేపించి మహిళల పురోభివృద్ధికి బీజం వేశారని ఎమ్మెల్యే కొనియాడారు. ఒక రూపాయి రుణం మంజూరు చేస్తే రూ.100లు పొదుపు చేయగల శక్తి ఒక మహిళలకే ఉందని ఆయన అన్నారు. మహిళలు స్వయం శక్తితో ఎదిగి చిన్న చిన్న పరిశ్రమలు స్థాపించే స్థాయికి ఎదగాలని ఎమ్మెల్యే కోరారు. మహిళల కళ్ళల్లో నీరు రాకూడదన్న తలంపుతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దీపం పథకం ప్రవేశపెట్టి ఉచితంగా సంవత్సరానికి మూడు సిలిండర్లను ఇప్పిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కిందన్నారు. మహిళలకు స్త్రీ శక్తి పేరుతో ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించిన ఘనత కూటమి ప్రభుత్వానిదే అని ఆయన అన్నారు. మహిళలు జిల్లాలకే పరిమితం కాకుండా రాష్ట్రమంతా ఉచితంగా ప్రయాణించవచ్చునని ఆయన అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం ఒకటిన్నర సంవత్సర కాల పరిధిలో సూపర్ సిక్స్ పథకాలను అమలుపరిచి సూపర్ హిట్ అనిపించుకుందన్నారు. అనంతపురంలో జరిగిన సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభకు జనం స్వచ్ఛందంగా తరలివచ్చారని ఎమ్మెల్యే గుర్తు చేశారు. బ్యాంకర్లు మహిళలకు రుణాలు ఇవ్వడంలో బ్యాంక్ చుట్టూ తిప్పించవద్దని బ్యాంకర్లను కోరారు. మహిళలు ఆర్థికంగా ఎదుగుదలకు ప్రణాళికలను రూపొందించుకుని వాటికి అనుగుణంగా నడుచుకోవాలన్నారు. ప్రతి మహిళ తమ కుటుంబంలోని పిల్లలను చక్కగా చదివించుకుని ఉన్నత స్థాయికి ఎదిగే విధంగా కృషి చేయాలన్నారు. తాను పేద కుటుంబంలో పుట్టిన వాడే నని, కష్టసుఖాలు తెలిసిన వాడినని అన్నారు. 61.95 కోట్లు చెక్కును అందజేసిన ఎమ్మెల్యే: గంగాధర నెల్లూరు నియోజకవర్గంలోని ఆరు మండలాలకు సంబంధించిన మహిళా సమాఖ్య సంఘాలకు61.95 కోట్ల చెక్కును ఇండియన్ బ్యాంక్ జోనల్ మేనేజర్ సెల్వరాజ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే థామస్ అందజేశారు. మహిళలు ఇచ్చిన రుణాలను సద్వినియోగం చేసుకొని తమ ఆర్థిక స్థితిగతులను మెరుగుపరుచుకోవాలన్నారు. కార్యక్రమంలో 21 మంది బ్యాంకర్లు, జోనల్ మేనేజర్, ఆరు మండలాల ఏపిం లు, తహసిల్దారు బాబు, ఏవో నాగమణి, ఏపీఎం పరశురామిరెడ్డి, మాల కార్పొరేషన్ డైరెక్టర్ యుగంధర్, వెదురుకుప్పం క్లస్టర్ ఇంచార్జ్ మోహన మురళి, చవట గుంట సింగిల్ విండో చైర్మన్ బోడి రెడ్డి సుధాకర్ రెడ్డి, చవట గుంట సింగిల్ విండో డైరెక్టర్ మనోహర్ నాయుడు, పాలసముద్రం మాజీ ఎంపీపీ ఇందిరమ్మ, కార్వేటి నగరం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చంగల్రాయ్ యాదవ్, దేవలం పేట సోక్రటీ స్ ఇంగ్లీష్ మీడియం కరస్పాండెంట్ గుణశేఖర్, టిడిపి నాయకులు బాబు నాయుడు, లోకనాథ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.




## టీటీడీ ఈఓను కలిసిన డిప్యూటీ మేయర్

**తిరుపతి, మేజర్‌న్యూస్ :** తిరుమల తిరుపతి దేవస్థానం కార్యనిర్వహణ అధికారిగా బాధ్యతలు చేపట్టిన అనిల్‌కు మార్ సింఘాల్‌ను శుక్రవారం టీటీడీ పరిపాలన భవనంలో తిరుపతి నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ ఆర్‌సీ. మునికృష్ణ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా భక్తులకు టీటీడీ అందిస్తున్న పలు సేవలు వివరాలను డిప్యూటీ మేయర్ ఆర్ సి మునికృష్ణ ఈవోకు వివరించారు. అనంతరం ఈవోను శాలువాతో ఘనంగా సత్కరించి మెమెంటోను అందజేశారు.



## శ్రీవారిని దర్శించుకున్న కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్

**తిరుమల, మేజర్ న్యూస్:** తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ దర్శించుకున్నారు. శుక్రవారం ఉదయం విఐపి విరామ సమయంలో కుటుంబ సభ్యులతో కలిసి స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా. అదనపు ఈవో వెంకయ్య చౌదరి శ్రీవారి తీర్థ ప్రసాదాలు, స్వామివారి చిత్రపటాన్ని అందచేసి పట్టు వస్త్రంతో సత్కరించారు.



## శ్రీ సాలి గ్రామ వేంకటేశ్వర స్వామి సేవలో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** తిరుచానూరు యోగి మల్లవరం శ్రీ సాలగ్రామ వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సందర్శించి దర్శించుకున్నారు. స్వామి వారి దర్శనం అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమాలలో పాల్గొని భక్తులకు స్వయంగా అన్న పానీయాలు వడ్డించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## కాణిపాకంలో ఘనంగా విమానోత్సవంపై వరసిద్ధుని వైభవం

**ఐరాల మేజర్‌న్యూస్:** కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానంలో జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం రాత్రి వివిధ రకాల విద్యుత్ దీపాలతో వివిధ రకాల పరిమిళ పుష్పలతో అలంకరించిన. విమనోత్సవంపై శ్రీ వరసిద్ధి వినాయక స్వామి ఉత్సవ మూర్తులు ఊరేగుతూ భక్తులును అలరించాయి. 2025 సెప్టెంబర్5 వతేది శుక్రవారంతో నవదిన బ్రహ్మోత్సవాలు ముగియగా ఈ నెల సెప్టెంబర్ 6 వతేది శనివారం నుంచి ప్రత్యేక ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ప్రత్యేక ఉత్సవాలలో భాగంగా శుక్రవారం ఉదయం ఆలయ వరుస ఉభయదార్లు అయిన ఐరాల చెందిన క్రిశేషులు కె.రామకృష్ణ పిళ్ళై వారి కుమారుడు కె. గణపతి ,వారి కుటుంబ సభ్యులు,దేవస్థానం వారు ఉదయం స్వామివారి మూలవిరాట్ కు వివిధారకాల పరిమిళ సుగంధ ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించారు తరువాత భక్తులకు స్వామివారి తీర్థ ప్రసాదాలు పంచామృతం పంచిపెట్టారు. ఈసందర్భంగా ఆలయ గ్రామోత్సవం నిర్వహించారు. ఉభయదార్లు గర్భాలయం, అంత్రాలయం,అర్ధ మండపం, బంగారు ధ్వజ స్థంభం, ఆణి వేటి మండపం, సుభద మండపం వంటి ప్రదేశాలలో వివిధారకాల పరిమిళ విదేశ పుష్పాలతో,మామిడి తోరణాలతో, అరటి బొద్దెలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. తరువాత రాత్రి వివిధారకాల పరిమిళ పుష్పాలతో,రంగు రంగుల విద్యుత్ దీపాలతో దేదివ్య మానంగా అలంకరించిన విమనోత్సవంపై సిద్ధి బుద్ధి సమేత శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి ఉత్సవ మూర్తులను ఉంచి కాణిపాకం గ్రామ పురవీధులు గుండా మంగళ వాయిద్యాలు నడుమ ఘనంగా ఉరేగుంచారు. అలాగే ఆలయ ఉభయదార్లు గ్రామోత్సవంలో కళాశాలను తీసుకొచ్చి స్వామివారి కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు. ఆలయ ఈవో పెంచల కిషోర్ ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో ఆలయ ఎఇఓ లు రవీంద్ర బాబు, ఎస్వీ కృష్ణారెడ్డి, హరిమాధవ రెడ్డి,ప్రసాద్,ధనపాల్, సూపర్ డెంట్లు, కోదండపాణి, వాసు,ప్రధాన అర్చకులు యన్. సోమశేఖర్, సహాయ అర్చకులు గణేష్ గురుకుల్,రాఘవేంద్ర ,ధర్మే శ్వర్ గురుకుల్, ఉన్నికృష్ణ, రవి, లతోపాటు వేదపండితులు ఉభయదార్లు వివిధ సూధురా ప్రాంతాల నుంచి తరలి వచ్చిన పలువురు భక్తులు పాల్గొన్నారు.



# నదీ ప్రవాహక ప్రాంతాల నందు ఇసుక తవ్వుట నిషేధం

## - జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** జిల్లాలో ఎక్కడైనా నది ప్రవాహక ప్రాంతాల నందు ఇసుక తవ్వుటకు నిషేధమని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లోని సమావేశ మందిరం నందు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ, జాయింట్ కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలను ఆదాయం కోసం కాకుండా సులభంగా ఇసుక అందుబాటులో ఉంచడం ప్రభుత్వ ప్రాధాన్యత అని పేర్కొన్నారు. జిల్లాలో మూడు డిపోలలో మరియు పట్టా శాండ్ నందు సుమారు 45,850 మెట్రిక్ టన్నుల ఇసుక నిల్వ ఉందని తెలిపారు. ఇసుక పంపిణీ నియంత్రించేందుకు రవాణా, గనులు రెవెన్యూ శాఖా అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టవలసినదిగా ఆదేశించారు. గతంలో ఇసుక కాంట్రాక్టర్లు జరిపిన ఇసుక అక్రమ త్రవ్వకాల గురించి ఏపీ ఎస్ ఏ సి సంస్థ వారు పంపించిన వివరములను జిల్లా స్థాయి ఇసుక కమిటీ వారు సమీక్షించి తదుపరి చర్యలు తీసుకొనుటకు చర్యలు చేపట్టడం జరిగిందని చిత్తూరు జిల్లా వారు జిల్లాలో ఎక్కడైనా నదీ ప్రవాహక ప్రాంతాల నందు ఇసుక త్రవ్వుటకనిబంధనలకువిరుద్ధంగా యంత్రాలను ఉపయోగించిన యెడల మరియు అక్రమంగా పక్క రాష్ట్రాలకు తరలించిన యెడల తనిఖీలు నిర్వహించి కఠిన చర్యలు తీసుకొనవలసినదిగా జిల్లా స్థాయి ఇసుక కమిటీ సభ్యులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అనంతరం ఎస్పి మణికంఠ చందోలు మాట్లాడుతూ, అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. నాణ్యత పరిమాణం ధర సమయం కీలక అంశాలుగా పర్యవేక్షణలో ఉన్నాయని తెలిపారు. అక్రమ కార్యకలాపాలను నివారించడానికి మైన్స్ పోలీస్ అధికారులకు కఠినంగా పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించబడ్డాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ జి.విద్యాదరి, చిత్తూరు ఆర్ డి ఓ శ్రీనివాసులు, మైన్స్ డిడి సత్యనారాయణ, ఎస్ ఈ ఆర్ డబ్ల్యూఎస్ విజయ్ కుమార్, ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ నిరంజన్ రెడ్డి, ఈ ఈ ఇరిగేషన్, డి డి గ్రౌండ్ వాటర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్వీడబ్ల్యును గుజరాత్ అధ్యాపక బృందం సందర్శన

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీపద్మావతి మహిళా డిగ్రీ, పీజీ కళాశాలను గుజరాత్ రాష్ట్రంలోని వడాలి ప్రభుత్వ కామర్స్ కళాశాల అధ్యాపకుల బృందం శుక్రవారం సందర్శించింది. పద్మావతి కళాశాల అటానమస్ సాధించిన తీరు, మౌలిక వసతుల కల్పనపై వారు కళాశాల అధ్యాపకులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పద్మావతి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నారాయణమ్మ గుజరాత్ అధ్యాపక బృందాన్ని సాదరంగా స్వాగతించి కళాశాలలో నడుస్తున్న కోర్సులు, మౌలిక వసతులపై సమాచారాన్ని అందించారు. ఈ సందర్భంగా కళాశాల భవిష్యత్ మార్గదర్శకత్వం కోసం అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ భువనేశ్వరి, డాక్టర్ ఉమాదేవి, గుజరాత్ కాశాలకు చెందిన ప్రిన్సిపల్ డాక్టర్ కేసరిసింగ్ ఎస్ పర్మార్, అధ్యాపకులు పారేశ్ ఎస్ ఖేతల్, గురుప్రకాష్ సింగ్, శైలేష్ కుమార్ ఎస్ బారియా పాల్గొన్నారు.



# మహిళా అభివృద్ధి కేంద్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

**-కేంద్ర మత్స్య, పశుసంవర్ధక, డైరీ శాఖ మంత్రి ఎస్పీ సింగ్ బాగల్**

**- మహిళా పాడి రైతుల సంక్షేమానికి కృషి చేస్తా**

**- మల్లయ్య పల్లి శ్రీజ పాలసీతవీకరణ కేంద్రాన్ని పరిశీలించిన కేంద్రమంత్రి ఎస్పీ సింగ్ బాగల్**

**చంద్రగిరి, మేజర్ న్యూస్:** మహిళల అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే కేంద్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని కేంద్ర మత్స్య పశుసంవర్ధక శాఖ డైరీ శాఖ మంత్రి ఎస్పీ సింగ్ భాగం అన్నారు. నేషనల్ డైయిరీ డెవలప్మెంట్ బోర్డ్, డైయిరీ సర్వీసెస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీజ మహిళ పాల ఉత్పత్తిదారుల సంస్థ సేవలు అద్భుతమని కేంద్ర మత్స్య, పశుసంవర్ధక, డైయిరీ శాఖామంత్రి ఎస్పీ సింగ్ బాగల్ అన్నారు. శుక్రవారం తిరుపతి జిల్లా, చంద్రగిరి మండలం మల్లయ్యపల్లి గ్రామంలోని శ్రీజ పాలశీతలీకరణ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీజ మహిళా పాల ఉత్పత్తిదారుల సంస్థ అధికారులు, కార్యవర్గ సభ్యులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో డెయిరీ రంగ అభివృద్ధిలో శ్రీజ సంస్థ భాగస్వామ్యానికి ఆయన ప్రశంసలు అందించారు. మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం మహిళలందరూ పాల ఉత్పత్తి పాటు, కోళ్ల పెంపకం, చేపల సాగు, పందుల పెంపకం వంటి రంగాలలో కూడా పాలుపంచుకోవాలని మంత్రి సూచించారు. ఇలా వైవిధ్యం చేర్చటం ద్వారా ఆదాయంలో స్థిరత్వం ఏర్పడుతుందని పేర్కొన్నారు. మహిళల ఆర్థిక అభివృద్దే లక్ష్యంగా కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం పనిచేస్తున్నదని తెలిపారు. మహిళా పాడి రైతుల సంక్షేమానికి, డైయిరీ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నదని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం గ్రామీణ అభివృద్ధి, రైతు సంక్షేమమే లక్ష్యంగా అనేక పథకాలను ప్రవేశపెడుతున్నదని తెలిపారు. దేశంలోని పాడి రైతులందరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పాడి పరిశ్రమ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం రైతులకు రాయితీ రుణాలను అందిస్తున్నదని తెలియజేశారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిలో మహిళలు కీలక పాత్ర పోషించాలని విజ్ఞప్తి చేశారు. శ్రీజ మహిళ పాల ఉత్పత్తిదారుల సంస్థ తయారు చేసే పాల ఉత్పత్తులలో నాణ్యత ఉందని కితాభించారు. ప్రతి పల్లెలో శ్రీజ ప్రభంజనం సృష్టించేలా మహిళలు నిర్వహిస్తున్నారని, శ్రీజ మహిళల సేవలను మంత్రి కొనియాడారు. అనంతరం శ్రీజ మహిళా పాల ఉత్పత్తిదారుల





సంస్థ అధికారుల తో సమీక్షా సమావేశం నిర్వహించి ఎన్డిడిబి అందిస్తున్న సహాయ సహకారాలను అడిగి తెలు సుకున్నారు. 'లాక్ పతి దిదీలు', పాల ఉత్పత్తిలో ప్రతిభ చూపిన ఉత్తమ మహిళ పాడి రైతులను సన్మానించి జ్ఞాపకలను అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీజ కంపెనీ సీఈఓ తిమ్మప్ప, పోకూర్మెంట్ హెడ్. రాజేంద్రబాబు, పిఐబి హెడ్ నిశాంత్, తిరుపతి ఏరియా మేనేజర్ రమేష్, పిఐబి మోహన్, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అప్రమత్తతే... శ్రీరామ రక్ష....

మొదటిపేజీ తరువాయి....

సైబర్ నేరగాళ్లు కాజేస్తే, బ్యాంకే బాధ్యత వహించాల్సి ఉంటుంది. వినియోగదారుడు, బ్యాంకు ఇద్దరి నిర్లక్ష్యం వల్లకాకుండా, మరే ఇతర కారణాలతోనైనా కస్టమర్ డబ్బులు పోగొట్టుకుని, మూడు రోజుల్లోపు బ్యాంకుకు తెలియజేస్తే అప్పుడూ బ్యాంకుదే బాధ్యత కస్టమర్ నిర్లక్ష్యం కారణంగా అంటే, పిన్ నంబర్, పాస్వర్డ్, ఓటీపీ నంబర్ ఇతరులకు చెప్పడం వల్ల డబ్బులు నష్టపోతే బ్యాంకుకు తెలియజేసే దాకా జరిగే నష్టాన్ని ఖాతాదారులే భరించాల్సి ఉంటుంది. బ్యాంకుకు తెలిపిన తరవాత కూడా నష్టపోతే, అప్పుడు నష్టాన్ని బ్యాంకే భరించాలి. కస్టమర్ నిర్లక్ష్యం కారణంగానే సైబర్ నేరం జరిగిందని రుజువు చేయాల్సిన బాధ్యత మాత్రం బ్యాంకులపైనే ఉంటుంది. ప్రస్తుత కాలంలో జరుగుతున్న సైబర్ నేరాలన్నీ, కస్టమర్ను మభ్యపెట్టి, బుకాయించి, పిన్ నంబర్, ఓటీపీ నంబర్, పాస్వర్డ్ వంటి కీలక సమాచారాన్ని సంగ్రహించి చేస్తున్నవే. అంటే, కస్టమర్ తానే స్వయంగా తన ఖాతా వివరాలు సైబర్ నేరగాళ్లకు చేరవేస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో అది మోసమేనని రుజువు చేయడం చాలా కష్టమైన పని. ఈ లావాదేవీలు రిజర్వ్‌బ్యాంకు మార్గదర్శకాల పరిధిలోకి రావు. కస్టమరే స్వయంగా తనఖాతా వివరాలు సైబర్ నేరగాళ్లకు తెలపడం వల్ల ఆ నష్టాన్ని తానే భరించాల్సి ఉంటుంది. డిజిటల్ మోసాలను గుర్తించడానికి, ప్రజలు వాటి బారిన పడకుండా జాగ్రత్తపడాలనే లక్ష్యంతో రిజర్వు బ్యాంకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ఆన్లైన్ బ్యాంకింగ్ తోపాటు డిజిటల్ చెల్లింపులపై శిక్షణ కార్యక్రమాలు కూడా నిర్వహిస్తోంది. ఎవరైనా సైబర్ నేరానికి గురై డబ్బులు పోగొట్టుకున్నట్లు ఫిర్యాదు చేస్తే, కస్టమర్ నిర్లక్ష్యం ఉన్నా, 85వేల పౌండ్ల వరకూ జరిగే నష్టానికి బ్యాంకులదే బాధ్యత అని బ్రిటన్లోని పేమెంట్ సర్వీసెస్ రెగ్యులేటర్ 2024లో ఆదేశాలు జారీ చేసింది. మన దేశంలో సైతం ఆర్థిక వ్యవహారాల స్థాయీ సంఘం 2024 డిసెంబరులో పార్లమెంటుకు సమర్పించిన నివేదిక సైతం ఈ తరహా సూచనలే చేసింది. సైబర్ నేరాల బాధితులకు సత్వర న్యాయం జరిగేందుకు, వినియోగదారుల ఫిర్యాదుపై విచారణ జరిగి డబ్బులు ఎవరికి చేరాయో తెలుసుకునే లోపు, బాధితులు ఫిర్యాదు చేసిన వెంటనే డబ్బులు వారి ఖాతాలో జమచేయాలని సూచించింది. ఈ సిఫారసును ప్రభుత్వం, రిజర్వుబ్యాంకు అమలు చేయలేదు. ఈ సూచన తక్షణమే ఆచరణలోకి రావాల్సిన అవసరం ఉంది. ఆన్లైన్ మోసాలపై రిజర్వు బ్యాంకుతోపాటు ఇతర బ్యాంకులూ సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత రీతిలో అవగాహన కార్యక్రమాలను ప్రచారం చేస్తున్నాయి. ప్రజలందరూ వాటిని అనుసరించాలి. ఏటీఎం, క్రెడిట్ కార్డు, డెబిట్ కార్డు వివరాలు ఎవరితోనూ పంచుకోరాదు. బ్యాంకింగ్ లేదా ఇతరత్రా ఆర్థిక లావాదేవీలను ఉచితంగా లభ్యమయ్యే వైఫై నెట్వర్క్ ద్వారా చేయకూడదు. ముఖ్యమైన బ్యాంకింగ్ సమాచారాన్ని ఈమెయిల్స్, మొబైల్ ఫోన్లలో దాచిపెట్టుకోకూడదు. ఆన్లైన్ మోసానికి గురైనప్పుడు వెంటనే 1930 నంబరుకు ఫోన్ చేసి వివరాలు అందిస్తే చాలావరకు డబ్బులు తిరిగి వస్తాయి. ఎంత త్వరగా సమాచారం ఇచ్చారన్నదే కీలకం. చాలావరకు డిజిటల్ మోసాలు ప్రజల అవగాహన లోపం లేదా నిర్లక్ష్యంతోనే జరుగుతున్నాయి. అందుకని, ఆర్థిక లావాదేవీల విషయంలో అందరూ చైతన్యవంతులై, అవగాహన పెంచుకుని అప్రమత్తంగా వ్యవహరించడం మేలు. దేశీయంగా డిజిటల్ అక్షరాస్యత పెరిగినప్పుడే ఆన్లైన్ మోసాల బారిన పడకుండా ఉండే వారి సంఖ్య అధికమవు తుంది.

**సైబర్ నేరాలు అంటే :** సైబర్ నేరాలు అంటే కంప్యూటర్‌లను లేదా ఇంటర్నెట్‌ను ఉపయోగించి చేసే నేరాలు. ఇందులో వ్యక్తిగత, ఆర్థిక, భద్రతాపరమైన మోసాలు ఉంటాయి. హ్యాకింగ్, ఫిషింగ్, గుర్తింపు దొంగతనం, రాన్సమ్‌వేర్ దాడులు వంటివి సైబర్ నేరాలలో భాగం. ఇంటర్నెట్ మాధ్యమం ద్వారా ప్రజల గోప్యతకు భంగం కలిగించడం, ఆర్థిక మోసాలకు పాల్పడటం వంటివి ఈ నేరాలలో ప్రధానంగా జరుగుతాయి.

**సైబర్ నేరాల రకాలు**

**హ్యాకింగ్ :** కంప్యూటర్ సిస్టమ్‌లు లేదా నెట్‌వర్క్‌లను అనధికారికంగా యాక్సెస్ చేయడం.

**ఫిషింగ్:** నకిలీ ఇమెయిల్‌లు లేదా వెబ్‌సైట్‌ల ద్వారా వ్యక్తిగత సమాచారాన్ని దొంగిలించడం.

**గుర్తింపు దొంగతనం:** ఇతరుల వ్యక్తిగత సమాచారాన్ని దొంగిలించి, వారిలా నటిస్తూ ఆర్థిక మోసాలకు పాల్పడటం.

**రాన్సమ్ వేర్వేరు :** కంప్యూటర్‌లోని డేటాను లాక్ చేసి, దాన్ని తిరిగి ఇచ్చేందుకు డబ్బు డిమాండ్ చేయడం.

**మాల్వే దాడులు :** హానికరమైన సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించి కంప్యూటర్ సిస్టమ్‌లకు నష్టం కలిగించడం.

**ఆన్‌లైన్ మోసాలు :** ఆన్‌లైన్ కొనుగోళ్లు లేదా లావాదేవీలలో మోసాలకు పాల్పడటం.

**ఎలా రక్షించుకోవాలి? :** తెలియని వ్యక్తుల నుండి వచ్చే ఇమెయిల్‌లు లేదా సందేశాల పట్ల జాగ్రత్త వహించండి.

బలమైన పాస్‌వర్డ్‌లను ఉపయోగించండి వాటిని తరచుగా మార్చండి.

మీ కంప్యూటర్ మొబైల్ పరికరాల్లో యాంటీవైరస్ సాఫ్ట్‌వేర్‌ను ఇన్‌స్టాల్ చేసుకోండి.

బ్యాంకు ఖాతాలను ఖాళీ చేసే ఆర్థిక మోసాల పట్ల అప్రమత్తంగా ఉండండి.

సైబర్ నేరాల గురించి ఫిర్యాదు చేయడం

మీరు ఏదైనా సైబర్ నేరానికి బాధితులైతే, హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ అందించే హెల్ప్‌లైన్ నంబర్ '1930'కి కాల్ చేసి, ఫిర్యాదు చేయవచ్చు.

మానవ తప్పిదంతోనే సైబర్ నేరాలు

పోలీసులు ఆన్లైన్ మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సైబర్ నేరాల నియంత్రణ, ఛేదించడంలో తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించాలి. సైబర్ వారియర్స్ వారి అనుభవాలు, పనితీరును అడిగి తెలుసు కోవాలి. ప్రస్తుత కాలంలో సైబర్ నేరాలు పెరుగుతున్నందున ప్రజలకు సైబర్ సెక్యూరిటీపై అవగాహన కల్పించడం ఎంతో ముఖ్యమన్నారు. జిల్లా సైబర్సెల్తో సమన్వయంతో పనిచేస్తూ సామాజిక మాధ్యమాల్లో అనుమానాస్పద కంటెంట్పై నిఘా ఉంచాలని, డిజిటల్ ఫోరెన్సిక్, సైబర్ ఇంటలిజెన్స్ సేకరణ వంటి బాధ్యతలను సైతం సమర్థవంతంగా నిర్వర్తించాలి, బాధ్యతను నైతికంగా, చట్టబద్ధంగా నిర్వహించాలి.

## ప్రాణరక్షణలో ప్రథమ చికిత్స కీలక పాత్ర

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ప్రమాదాలు అత్యవసర పరిస్థితుల్లో ప్రథమ చికిత్స ప్రతి ఒక్కరికీ తెలుసుకోవడం అవసరమని, ప్రాణరక్షణలో ప్రథమ చికిత్స కీలక పాత్ర పోషిస్తుందని ఎస్.వి. మెడికల్ కళాశాల రిటైర్డ్ ప్రొఫెసర్ డా.బి.జనార్ధన రాజు అన్నారు. ఎస్.వి. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ప్రపంచ ప్రథమ చికిత్స దినోత్సవాన్ని సెట్విన్ సహకారంతో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రథమ చికిత్స ప్రాధాన్యతపై విశదీకరించారు. ట్రైనర్ రత్న శేఖర్ విద్యార్థులకు ప్రథమ చికిత్స పద్ధతులపై ప్రాయోగిక శిక్షణ ఇచ్చి, వివిధ అత్యవసర పరిస్థితుల్లో అనుసరించాల్సిన చర్యలను చేసి చూపించారు. సెట్విన్ ఆఫీసర్ కే.మోహన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రథమ చికిత్సపై అవగాహన పెంచడంలో విద్యార్థులు ముందుండాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. వై. ద్వారకానాథ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇలాంటి శిక్షణా కార్యక్రమాలు వారి వ్యక్తిగత జీవితం మాత్రమే కాకుండా సమాజానికి కూడా ఉపయోగకరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్ పి.రాజా మోహన్ రెడ్డి, ఎన్.సి.సి. ఏ.ఎన్.ఓ. ఆర్. ఉదయ్ కుమార్, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.




## 150 మంది సీతమ్స్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు క్యాంపస్ సెలక్షన్‌లో వీడిమి ఇన్ఫోటెక్‌కు ఎంపిక



చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్: విశాఖపట్నం లోని సాఫ్ట్‌వేర్ సంస్థ వీడిమి ఇన్ఫోటెక్ వారు శుక్రవారం శ్రీనివాస ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ కళాశాలలో క్యాంపస్ సెలక్షన్స్ నిర్వహించారు. ఈ ప్లేస్మెంట్ ఉద్దేసం బి.టెక్, ఎం.బి.ఏ ఎం.సి.ఏ తుది సంవత్సరం విద్యార్థులను ఎంపిక చేయడానికి ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమాన్ని సీతమ్స్ శిక్షణ అండ్ ప్లేస్‌మెంట్ సెల్ సమన్వయం చేసి సాఫ్ట్‌వేర్ రంగంలో ఉపాధి అవకాశాలను పొందేందుకు విద్యార్థులకు ఇది ఒక ముఖ్యమైన వేదికగా నిలిచింది. విశాఖపట్నంలో ప్రసిద్ధి చెందిన వీడిమి ఇన్ఫోటెక్ సంస్థ, తమ అవసరాలకు అనుగుణంగా బి.టెక్, ఎం.బి.ఏ, ఎం.సి.ఏ తుది సంవత్సరం చదువుతున్న 150 మంది విద్యార్థులను వివిధ ఉద్యోగాలకు ఎంపిక చేసింది. ఎంపికైన అభ్యర్థులకు 4.5 లక్షలు నుండి 6.5 లక్షలు వరకు జీత ప్యాకేజ్ అందజేయబడుతుంది. ఈ సందర్భంగా సీతమ్స్ ఇంజినీరింగ్ కళాశాల ఛైర్మన్ కే. రంగనాథం, మేనేజింగ్ ట్రస్టీ డా. డి. ఎ. కల్పజ, సెక్రటరీ డి. కె. బద్రి నారాయణ ఎంపికైన విద్యార్థులను అభినందించారు.

## బాల్యవివాహాలు చట్టరీత్యా నేరం

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** నేటి సమాజంలో బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని కార్వేటి నగరం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి శోభారాణి అన్నారు. శుక్రవారం కత్తెరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కిశోర బాలికలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలికలకు ఆత్మరక్షణ ఏ విధంగా చేసుకోవాలో తెలియజేశారు. అదేవిధంగా గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి వివరించారు. పౌష్టికాహారం గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు చంగల్ రాజు అంగన్వాడి కార్యకర్తలు సుగుణ కృష్ణకుమారి రాజేశ్వరి రాధిక విమల మధు, అంగన్వాడి కార్యకర్తలు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



## మండల స్థాయిలో మొదటి స్థానంగా నిలిచిన టైని టాట్స్ విద్యార్థులు



**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** సూళ్లూరుపేట పట్టణ ప్రాంతంలో ఉన్న టైనీ టాట్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు సూళ్లూరుపేట మండలం కోటపోలూరు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో జరిగిన మండల స్థాయి యస్ జి యఫ్. ఆటల పోటీలలో టై నీ టాట్స్ విద్యార్థులు సత్తా చాటారు. ఇందులో ఎనిమిది వందల మీటర్ల పరుగు పందెంల పోటీలో మొదటి స్థానంలో నిలిచారు. అదేవిధంగా బ్యాడ్మింటన్‌లో కూడా మొదటి స్థానంలో నిలిచి గెలుపొందారు గెలుపొందిన విద్యార్థులను టై నీ టాట్స్ ఇంగ్లీష్ మీడియం కరస్పాండెంట్ వే నాటి ధనుంజయ రెడ్డి, పిఈటి ,జోహార ,సురేష్ ఉపాధ్యాయులు పోటీలో మొదటి స్థానం గెలుపొందిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టంతో కాకుండ ఇష్టంతో చదవాలి అదేవిధంగా చదువుతో పాటు క్రీడారంగం పై శ్రద్ధ ఉన్న విధ్యార్ధిని విధ్యార్థులు పోటీలలో పాల్గొని ఇటు స్కూల్ యాజమాన్యానికి అటు మీ తల్లి తండ్రులకు గౌరవం లభిస్తుందన్నారు. జరిగిన పోటీలలో గెలుపొందిన విధ్యార్వులకు ప్రత్యేకంగా అభినందించారు.

## ఆల్ ఇండియా కరాటీ టోర్నమెంట్‌లో నారాయణ విద్యార్థులకు పతకాలు

**చంద్రగిరి, మేజర్‌న్యూస్ :**శ్రీనివాసమంగాపురం, కాలూర్ క్రాస్ లోని నారాయణ పాఠశాల కోరకుప్పంలో జరిగిన ఆల్ ఇండియా కరాటీ టోర్నమెంట్లో పాల్గొని వివిధ పతకాలను సాధించారు. పాఠశాలకు చెందిన వి. జీవన్ సాయి, ఎమ్. ఉద్దీప్, ఎస్. కౌశిక్ సాయి, బి. సాయి మిథున్ రెడ్డి, ఎన్.వి.సి ప్రణీత్, సి. మహేష్ వర్మ విజయం సాధించారు .వీరికి ప్రముఖ సినీనటుడు రియాజ్ఖాన్ చేతుల మీదుగా మెడల్స్, సర్టిఫికెట్స్, ట్రోఫీని అందించారు. ఈ సందర్భంగా విజేతలను ప్రిన్స్ పాల్ లాలాధర్, శ్రీనివాసులు, ఎంజిఎం శ్రీనివాస్, డిజిఎమ్ కొండలరావు, కరాటీ మాస్టర్ బాలాజి అభినందించారు .

# బీసీలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** 2024 వ సంవత్సరం సార్వత్రిక ఎన్నికల మునుపు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం వెనుకబడిన తరగతులైన బీసీలకు ఎన్నికల మునుపు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని రాష్ట్ర జేఏసీ చైర్మన్ జ్ఞాన జగదీష్ డిమాండ్ చేశారు. శుక్రవారం బీసీల ఐదు ప్రధాన డిమాండ్లపై,వందలాదిమంది బీసీ సంఘం నాయకులు, కార్యకర్తలతో ర్యాలీగా కలెక్టరేట్ కు వెళ్లి,ఆ మేరకు డిఆర్ఓ మోహన్ కుమార్‌కి మెమోరాండం సమర్పించారు. ఈ సందర్భంగా జరిగిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ, అనాదిగా ఆదిపత్య పెత్తందారి సమాజంలో అణచివేత-పీడన- దోపిడీలకు గురవుతూ, అన్ని రంగాలలో వెనుకబడి ఉన్న బీసీలకు ఎస్సీ,ఎస్టీల వలెనే"ప్రత్యేక రక్షణ చట్టం"తెస్తామని ఎన్నికల వాగ్దానం చేశారన్నారు. ఏడాదిన్నర గడుస్తున్నా,ఈ ప్రభుత్వం ఇంతవరకు ఆ ఊసే ఎత్తడం లేదన్నారు. అలాగే చట్టసభలలో 33 శాతం, స్థానిక సంస్థలు-నామినేటెడ్ పదవులు-నామినేషన్ వర్క్స్ లలో 34 శాతం రిజర్వేషన్లు అమలు జరుపుతామని మరో వాగ్దానం చేసి ఉన్నారన్నారు. వాస్తవంగా బీసీ సమాజం ఎస్సీ ఎస్టీలకు వలెనే బీసీలకు కూడా తమ జనాభా దామాషాలో రిజర్వేషన్లు అమలు జరపాలని కోరుకుంటున్నదన్నారు. ఏప్రిల్ తో స్థానిక సంస్థల ఎన్నికల గడువు ముగుస్తున్న వేళ, మూడు నెలల ముందే ఎన్నికలు నిర్వహిస్తామని ఎలక్షన్ కమిషన్ అంటున్నదన్నారు.



కానీ ఇంతవరకు రాష్ట్రంలో కుల గణనను సమగ్రంగా నిర్వహించకుండా, స్థానిక ప్రాదేశిక నియోజక వర్గాల విభజన పూర్తి చేయకుండా, బీసీలకు స్థానిక ఎన్నికలలో రిజర్వేషన్లు ఎలా నిర్వహిస్తారని వారు ప్రభుత్వాన్ని నిలదీశారు. ఏప్రిల్ తరువాత ఆరు నెలల లోపు కమిషన్ నిబంధనల మేరకు ఎన్నికలు జరిపే వీలున్నందున,ఈ లోపే రాష్ట్రవ్యాప్తంగా కులగణన జరిపి,ప్రాదేశిక నియోజక వర్గాల విభజన పూర్తి చేసి, బీసీలకు 34 శాతం స్థానిక సంస్థల రిజర్వేషన్లు అమలు జరపాలన్నారు. రాజ్యాంగ- న్యాయపర చిక్కులన్నింటినీ అధిగమించి, కూటమి ప్రభుత్వం తప్పక బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు అమలయ్యేలా చేసిన తరువాతే, స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని వారు మెమొరండం ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ చంద్ర, ఎస్ సెల్వరాజ్, ఎంహెచ్‌డి పవన్ కళ్యాణ్, కె. దిలీప్ కుమార్, ఎస్ కార్తీక్, జె మదన్ కుమార్, వి రవికుమార్, ఎస్ గోకుల్, కే. లోకేష్, ఎం మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇది మనందరి ప్రభుత్వం మన సచివాలయం - మన ప్రజలు



**కుప్పం, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని దాశేగనూరు, చందం పంచాయతిలలో తెదేపా పంచాయతీ సమన్వయ కమిటీ సమా వేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండలపార్టీ అధ్యక్షులు ప్రేమ కుమార్ పాల్గొని మాట్లాడుతూ ప్రజలు ఎన్నో ఆశలతో, ఎన్నికల్లో ఆదరించారని వారి నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి ప్రతినిధులుగా వున్న స్థానిక నాయకులు అన్ని విధాలా ప్రజలకు అందుబాటులో వుండాలని, ముఖ్యమంత్రి నమ్మకాన్ని కాపాడాలని,అన్ని పంచాయతీలలో వున్న పంచాయతి సమన్వయ కమిటీ సభ్యులు, రోజుకు ఇద్దరు చొప్పున స్థానికంగా ఉన్న సచివాల యంలో అధికారులుతోపాటు ప్రజలకు అందుబాటులో వుండాల న్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక యూనిట్, క్లస్టర్ ఇన్చార్జిలు, పంచా యతీ పార్టీ అధ్య క్షులు, సమన్వయ కమిటీ సభ్యులు, వెంకటాచలం గౌడు, రామ కృష్ణ, హైదర్ వలి అశోక్,శేషగిరి, రాధాకృష్ణ మూర్తి, మేఘనాథం, దామోదర్, మణి, గురుస్వామి, ఎ.మురళి, బూత్ ఇన్చార్జిలు పాల్గొన్నారు.

## స్వీయరక్షణకు కరాటి అవసరం

**: శ్రీచైతన్య ఎంజిఎం సురేష్**

**చంద్రగిరి, మేజర్‌న్యూస్ :** కరాటి శారీరక, ఆరోగ్యానికి, స్వీయరక్షణకు అత్యంత అవసరమని శ్రీచైతన్య పాఠశాల ఎంజిఎం సురేష్ తెలిపారు. కొరకుప్పంలోలో జరిగిన ఆల్ ఇండియా కరాటి టోర్నమెంట్ లో పాల్గొని వివిధ పథకాలు సాధించిన తమ పాఠశాల విద్యార్థులును ఆయన అభినందించారు. ఆల్ ఇండియా కరాటీ టోర్నమెంట్ లో శ్రీ చైతన్య విద్యార్థులకు పథకాలు పంట పండింది. స్థానిక చంద్రగిరిలో ఉన్న శ్రీ చైతన్య పాఠశాల ఆల్ ఇండియా కరాటే టోర్నమెంట్ లో పాల్గొని వివిధ పతకాలను సాధిం చారు. పాఠశాలకు చెందిన జ్యోత్స్న (6వ తరగతి) ప్రథమ స్థానం, పుష్కల్ సాయి (4వ తరగతి), శ్రీష్మణ్ రెడ్డి (6వ తరగతి) ద్వితీయ స్థానం, ఎస్ వి జశ్విత (3వ తరగతి), ఇషాంత్ రెడ్డి (6వ తరగతి), చేతనాంజన (6వ తరగతీ) అభిషయ్ (7వ తరగతి) తృతీయ స్థానా లను సాధించి పతకాలను కైవసం చేసుకున్నారు. వీరికి ప్రముఖ సినీ నటుడు రియాజ్ ఖాన్ చేతులమీదుగా మెడల్స్, సర్టిఫికేట్స్, ట్రోఫీని అందించడం జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఏటీఎం సురేష్, ప్రిన్స్ పాల్ జమీల్ భాషా విద్యార్థులను అభినందించి కరాటి శారీరక ఆరోగ్యానికి, స్వీయరక్షణకు అత్యంత అవసరమని దీనిపట్ల ప్రతిఒక్కరు అవగాహనతో ఉండాలని సూచించారు. ఎజిఎమ్ సురేష్ పతకాలను సాధించిన విద్యార్థులను అభినందిస్తూ ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో డీన్ నారాయణస్వామి, ప్రైమరీ ఇంచార్జీలు జ్యోతి, మీన, ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ రత్న, కరాటి మాస్టర్ బాలాజి, ఉపాధ్యాయబృందం విద్యార్థులు పాల్గొన్నారు.




## పనికి మాలిన నారాయణస్వామి-ఎమ్మెల్యే థామస్ ఎద్దేవ



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి పనికిమాలిన వ్యక్తిగా మిగిలిపోయారని గంగాధర నెల్లూరు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ వి ఎం థామస్ చిత్రీకరించారు. శుక్రవారం ఎమ్మెల్యే వెదురుకుప్పంలో మాట్లాడుతూ డిప్యూటీ సీఎం హోదాలో నారాయణస్వామి గంగాధర నెల్లూరు ను అభివృద్ధి పరచలేదని అతను వైయస్ జగన్మోహన్ రెడ్డి జపం చేయడానికే పరిమితమైపోయారన్నారు. నారాయణస్వామిపదవిలో ఉన్నప్పుడు జగన్మోహన్ రెడ్డికి పాద పూజ చేశారని, ప్రస్తుతం సిట్ అధికారుల కాళ్లను పట్టుకుని ప్రాధేయపడుతున్నారని ఎద్దావ చేశారు. 3,550 కోట్లు రూపాయలు మద్యం కుంభకోణం జరిగితే తనకు ఏమీ తెలియదని చెప్పడం ఎంతవరకు సబబు అని నిలదీశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే విద్యార్థుల కష్టాలను గుర్తించి 30 లక్షల రూపాయలను గదుల నిర్మాణానికి వెచ్చించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. పాడుబడిన ఐటీఐకి నిధులు సమకూర్చే ప్రయత్నం చేస్తానన్నారు. అదేవిధంగా పచ్చికాపలం నుండి కొత్తపల్లి మిట్టవరకు డబుల్ రోడ్డు నిర్మాణానికి రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి నిధులు మంజూరు చేపించే ప్రయత్నం చేస్తానన్నారు. అలాగే వెదురుకుప్పం, కార్వేటి నగరం మండలాలు తిరుపతి జిల్లాకు సమీపంలో ఉన్నాయని, వీటిని తిరుపతిలో కలపాలని ఎన్నికల సమయంలో సీఎం చంద్రబాబు దృష్టికి, పాదయాత్రలో లోకేష్ దృష్టికి ప్రజలు తీసుకువెళ్లడంతో, అధికారంలోకి వచ్చిన వెంటనే రెండు మండలాలను తిరుపతి జిల్లాలో కలుపుతామని మాట ఇచ్చిన విషయం వెదురుకుప్పంలో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే థామస్ దృష్టికి టిడిపి నాయకులు తీసుకువెళ్లడంతో ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి అసెంబ్లీలో చర్చించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో మాల కార్పొరేషన్ డైరెక్టర్ యుగంధర్, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## కూటమి సంక్షేమ పథకాలు సూపర్ హిట్

**- ఆంధ్రప్రదేశ్ గిరిజన సలహా మండలి సభ్యులు ఎం సుబ్బయ్య**



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీల్లో భాగంగా ఏడాదిన్నర కాలంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేయడంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సఫలీకృతులయ్యారని తద్వారా ప్రజలకు మరింత చేరువైందుకు సూపర్ సిక్స్ పథకాలు దోహదపడ్డాయని రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ సలహా మండలి సభ్యుడు ఎం సుబ్బయ్య అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు అనంతపురంలో సంయుక్తంగా నిర్వహించిన సూపర్ సిక్స్ - సూపర్ హిట్ అనే కార్యక్రమం విజయవంతం కావడంతో హర్షం వ్యక్తం చేశారు. సూపర్ సిక్స్ పథకాలు పూర్తిస్థాయిలో అమలు చేసి మరోసారి ఎన్డీఏ కూటమి అధికారంలో తీసుకురావడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చూసి కృషి చేస్తున్నారని తెలిపారు. వైసిపి నేతల బురిడీ మాటలు నమ్మే స్థితిలో ప్రజలు, రైతులు లేరన్నారు. ఇకనైనా అసత్య ప్రచారాలు మానుకోవాలని వైసీపీ నేతలకు ఆయన హితవు పలికారు.

## జాప్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శి ట్రెజరర్ ఎంపిక



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని ట్రావెల్స్ బంగ్లాలో జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఉప్పాల లక్ష్మణ్ ఆదేశాల మేరకురాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మీపతి ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు జాన్ బాబు, ఫిరోజ్ భాష శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో పుంగనూరు నియోజకవర్గ అధ్యక్షునిగా సాల్వరాజ్ సతీష్ కుమార్‌ను ప్రధాన కార్యదర్శిగా రెడ్డప్ప,ను ట్రెజరర్‌గా కృష్ణమూర్తిని నియమిస్తున్నట్లు నియమ పత్రాలు అందజేశారు.

## విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి అవసరం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు నైపుణ్యాభివృద్ధి చేసుకోవడం చాలా అవసరమని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి నారాయణమ్మ పేర్కొన్నారు. శ్రీపద్మావతి మహిళా డిగ్రీ పీజీ కళాశాల, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్, సంకల్ప మిషన్ శక్తి ఆధ్వర్యంలో నైపుణ్యాభివృద్ధి అంశంపై అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. నైపుణ్యం విద్యకు ఉపాధి మధ్య వంతెన లాంటిదని ప్రిన్సిపల్ తెలిపారు. ముఖ్యఅతిథిగా హాజరైన స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్ ఆర్ లోకనాథం మాట్లాడుతూ విద్యార్థినులు అనేక రంగాలలో నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు, స్త్రీ శక్తిని గూర్చి వివరించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా కృష్ణ మంజరి, జిల్లా మిషన్ కోఆర్డినేటర్, సి సుజాత, వన్ స్టాప్ సెంటర్ అడ్మినిస్ట్రేటర్ పి రోజా రమణి, లీగల్ అడ్వైజర్, జాహ్నవి, కౌన్సిలర్లు హాజరయ్యారు. ఇందులో కళాశాల ఇన్చార్జి స్కిల్ డెవలప్మెంట్ కోఆర్డినేటర్ సిహెచ్ సుహాసిని, సభ్యులు ఎం భారతి, డి రాధిక, బి భారతి, డా రాధాకృష్ణ, డా మాధవి, డా లక్ష్మీదేవి, డా వరప్రసూన, దీప, ఎ అరుణ, ఓ ఎస్ యు సిబ్బంది, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## డిగ్రీ అడ్మిషన్ల గందరగోళానికి తెర

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** డిగ్రీ అడ్మిషన్ల విషయంలో ఇటు విద్యార్థులను, అటు తల్లిదండ్రులను, అధ్యాపకులను గందరగోళానికి గురి చేసి ఉన్నత విద్యామండలి అధికారులు ఎట్టకేలకు తెరదించారు. శనివారం సాయంత్రం వరకు ఇప్పటికే ఓఎఎమ్మీసీ వెబ్సైట్ ద్వారా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు తమ ధృవీకరణ పత్రాల సమర్పణలో జరిగిన పొరపాటును సరిదిద్దుకునేందుకు అవకాశం కల్పించారు. ఆదివారం విద్యార్థులు సాధించిన మార్కులు, రిజర్వేషన్ల ప్రాతిపదికన సీట్లు కేటాయించి విద్యార్థులు మొబైల్స్ కు మెసేజ్ పంపిచనున్నట్లు కళాశాల యాజమాన్యాలకు సమాచారం అందించారు. సీట్లు సాధించిన విద్యార్థులు తమకు కేటాయించిన కళాశాలలో సోమవారం రిపోర్టు చేసి అడ్మిషన్లు పొందాల్సి ఉంటుందని ఉన్నత విద్యామండలి అధికారులు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

## విద్యార్థులకు స్టీల్ గ్లాసులు వితరణ



**పెళ్లకూరు, మేజర్ న్యూస్ :** మండలంలోని భీమవరం గ్రామంలో ఉన్న ఆదర్శ ప్రాథమిక పాఠశాల లోని విద్యార్థులకు రాగి జావ తాగేందుకు స్టీల్ గ్లాసులను మనోజ్ హార్వెస్టర్ ఓనర్ ఏ శ్రీనివాసులు అందించారని ప్రధాన ఉపాధ్యాయులు టి.ఎస్.రఘు తెలిపారు. సుమారు రూ.5వేల విలువ కలిగిన 150 స్టీల్ గ్లాసులను వారి మిత్రుల ద్వారా అందించామని వారు తెలిపారు.ఈ సందర్భంగా దాతలను పాఠశాల సిబ్బంది ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవిచంద్ర, సుబ్రమణ్యం రెడ్డి, రమేష్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని దాత సహాయం మరువలేనిదని కొనియాడారు.

## సెప్టెంబర్ 22 నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు పద్మావతి అమ్మవారి ఆలయంలో నవరాత్రి ఉత్సవాలు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో నవరాత్రి ఉత్సవాలు తిరుచానూరులోని శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో సెప్టెంబరు 22 నుంచి అక్టోబరు 2వ తేదీ వరకు నవరాత్రి ఉత్సవాలు జరుగనున్నాయి. ఈ సందర్భంగా ప్రతిరోజూ మధ్యాహ్నం 3 నుండి 4.30 గంటల వరకు ఆలయంలోని శ్రీకృష్ణస్వామి ముఖ మండపంలో శ్రీ పద్మావతి అమ్మవారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం వేడుకగా నిర్వహిస్తారు. ఇందులో భాగంగా పాలు, పెరుగు, తేనె, చందనం, కొబ్బరినీళ్లు, ఇతర పండ్ల రసాలతో విశేషంగా అభిషేకం చేస్తారు. అదేవిధంగా సాయంత్రం ఊంజల్‌సేవ నిర్వహిస్తారు. అక్టోబరు 2వ తేదీ విజయదశమినాడు శ్రీపద్మావతి అమ్మవారు రాత్రి 7.45 గంటలకు విశేషమైన గజ వాహనంపై ఊరేగి భక్తులకు దర్శనమిస్తారు.

## ముక్కంటి సేవలో కేంద్ర మంత్రి ఎస్పీ సింగ్ బాగల్

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్ న్యూస్ :** కేంద్ర మత్స్య, పశు సంవర్ధక మరియు డైరీ డెవలప్‌మెంట్ మంత్రి ఎస్.పి.సింగ్ బాగల్ శుక్రవారం శ్రీకాళహస్తీశ్వరాలయాన్ని సందర్శించారు.



ఈ సందర్భంగా ఆలయ అధికారులు వారికి స్వాగతం పలికారు. రాహు కేతు పూజల అనంతరం అంతరాలయ దర్శనము చేయించారు. మృత్యుంజయ మండపంలో స్వామి అమ్మవార్ల తీర్థప్రసాదం చిత్రపటం శేష వస్త్రాలు, వేద పండితులు ఆశీర్వచనము అందించారు. కార్యక్రమంలో ప్రోటోకాల్ ఏఈవో మోహన్, రవి, ఆలయ పర్యవేక్షకులు నాగభూషణం, ఆలయ ఇన్స్పెక్టర్ వెంకటస్వామి పాల్గొన్నారు.

## తిరుపతిలో జరగనున్న మహిళా జాతీయ సదస్సు ను విజయవంతం చేద్దాం : కలెక్టర్



**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్ :** ఈ నెల 14, 15 తేదీలలో జిల్లాలో జరగనున్న మహిళా సాధికారతపై పార్లమెంటు శాసనసభ కమిటీల జాతీయ సదస్సు ను విజయవంతం చేద్దామని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. మొట్ట మొదటిసారి తిరుపతి జిల్లాలో మహిళా సాధికారతపై పార్లమెంటు శాసనసభ కమిటీల జాతీయ సదస్సు" నిర్వహిస్తున్న నేపథ్యంలో దేశం గర్వించదగ్గ స్థాయిలో కలిసికట్టుగా నిర్వహించేందుకు జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులు తో కలిసి జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు కాన్ఫరెన్స్ ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ సమీక్ష సమావేశం నిర్వహించి నోడల్ అధికారులకు, లైజన్ అధికారులకు దిశా నిర్దేశం చేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 14,15 వ తేదీలలో తిరుపతి రాహుల్ కన్వెన్షన్ సెంటర్ నందు మహిళా సాధికారతపై పార్లమెంటు శాసనసభ కమిటీల జాతీయ సదస్సు" మన రాష్ట్రం, మన జిల్లా నందు మొట్ట మొదటి సారిగా నిర్వహిస్తున్నామని, దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుండి మహిళా ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొననున్నారని, రాహుల్ కన్వెన్షన్ హాల్ నందు సీటింగ్, స్టేజ్, ఏర్పాట్లు క్రమ పద్దతిగా ఉండేలా లోక్ సభ సెక్రటరీ టీం ద్వారా పగడ్బందీగా నిర్వహించేలా ఆదేశించియున్నారని తెలిపారు. అతిథులు వచ్చినప్పటి నుండి తిరిగివెళ్లేంతవరకు విధులు తూచాతప్పకుండా పాటించాలన్నారు. ఈ నెల 14 వ తేదీన రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రానున్నారని, సంబంధిత శాఖ అధికారులు సమన్వయం చేసుకొని ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ కాళహస్తి ఆర్డిఓ భానుప్రకాష్ రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లు, దేవేందర్ రెడ్డి, రోజ్ మాండ్, జిల్లా అధికారులు, నోడల్ అధికారులు, లైజన్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్వీ వెటర్నరీ డీన్‌గా డాక్టర్ పి గంగరాజు



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఎస్వి పశు వైద్య విశ్వవిద్యాలయం అసోసియేట్ డీన్‌గా డాక్టర్ పి.గంగరాజు నియమితులయ్యారు. ఈ మేరకు ఇంచార్జ్ ఉపకులపతి ఆచార్య జెవి రమణ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం కళాశాల అసోసియేట్ డీన్ గా పనిచేస్తున్న డాక్టర్ వై.రవీంద్రారెడ్డి పదవీకాలం పూర్తి కావడంతో కళాశాల నూతన అసోసియేట్ డీన్ గా డాక్టర్ పి గంగరాజు రెండు సంవత్సరాల కాలపరిమితితో నియమించారు. ప్రస్తుతం రవీంద్ర రెడ్డి కళాశాలలోని లైవ్స్టాక్ ప్రొడక్షన్ మేనేజ్మెంట్ విభాగంలో ప్రొఫెసర్ గా నియమితులయ్యారు. డీన్ గా డాక్టర్ పి.గంగరాజు మాట్లాడుతూ డైరీ టెక్నాలజీ కళాశాల అభివృద్ధికి అందరి సహకారంతో కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా పలువురు గంగరాజుకు అభినందనలు తెలిపారు.

## హరిబాబుకు దళిత వీర్ అవార్డు

**తొట్టంబేడు, మేజర్ న్యూస్:** దళిత బహుజన ఫ్రంట్ రాయలసీమ కో-ఆర్డినేటర్ నత్తం హరిబాబు శుక్రవారం గుంటూరు లో దళిత వీర్ అవార్డ్ అందుకున్నారు .బాబాసాహెబ్ డా .బి.ఆర్. అంబేద్కర్ భావజాలంతో దళిత జాతి జనులకు అండగా అందుబాటులో వుంటూ



మానవ హక్కుల పరిరక్షణకు అంకితభావంతో విశేష కృషి చేస్తునందుకు చుండూరు దళిత పల్లెవీరుడు కొమ్మెర్ల అనిల్ కుమార్ స్ఫూర్తితో దళితవీర్ అవార్డ్- 2025 ను సెప్టెంబరు 10 వతేది గుంటూరులో దళిత పల్లె వీరులు మహోత్సవంలో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, దళిత బహుజన ఫ్రంట్ వ్యవస్థాపక అధ్యక్షులు కొరివి వినయ్ కుమార్ మరియు మాజీ మంత్రి డొక్కామాణిక్య వరప్రసాద్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ కార్యక్రమంలో దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి మేళం భాగ్యారావు , గుంటూరు జిల్లా అధ్యక్షుడు భూపతి సునీల్ కుమార్ , డిపిఎఫ్ జాతీయ కార్యదర్శి పి. శంకర్ , కుల వివక్ష వ్యతిరేక పోరాట కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆంధ్ర మాల్యాద్రి మరియు వివిధ సంఘాలకు చెందిన పలువురు రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

## ఎన్జీ రంగా రిజిస్ట్రార్‌గా డాక్టర్ ఎంవి రమణ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:**



ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ నూతన రిజిస్ట్రార్ గా డాక్టర్ ఎంవి రమణ నియమితులయ్యారు. కళాశాల అసోసియేట్ డీన్ గా విధులు నిర్వర్తిస్తున్న డాక్టర్ ఎంవి రమణ పదోన్నత లభించడంతో శుక్రవారం గుంటూరులోని యూనివర్సిటీ ప్రధాన కార్యాలయంలో ఆయన రిజిస్టర్ గా బాధ్యతలు చేపట్టారు. డాక్టర్ రమణ వ్యవసాయ వర్సిటీలో వివిధ హోదాలలో గత 34 సంవత్సరాలుగా బోధన, పరిశోధన రంగాలలో సుదీర్ఘమైన సేవలు అందించారు. ముఖ్యంగా ఇరిగేషన్ ఇంజనీరింగ్ నీరు భూసార సంరక్షణ అంశాలపై విశేష అనుభవజ్ఞులు డాక్టర్ రమణ వ్యవసాయ ఇంజనీరింగ్ విభాగంలో ఇప్పటివరకు ఏడు మంది పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు ఇద్దరు పీహెచ్డీ విద్యార్థులను మార్గ నిర్దేశం చేశారు.వ్యవసాయ ఇంజనీరింగ్ విభాగంలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అనేక పరిశోధన పత్రాలను ప్రచురించారు. బాధ్యతలు అనంతరం ఆయన మాట్లాడుతూ సుదీర్ఘమైన అనుభవంతో నూతన రిజిస్ట్రార్ గా మెరుగైన సేవలు అందిస్తానని తెలిపారు.

## చిన్నతనం నుంచి విద్యార్థులకు కంప్యూటర్ పరిజ్ఞానం అవసరం

**- ఎంఈఓ లలిత కుమారి**


**- 27 మంది విద్యార్థులు కంప్యూటర్ కోర్సుల్లో ఉత్తీర్ణత**



**చంద్రగిరి మేజర్‌న్యూస్:** ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించే విద్యార్థులు సాంకేతిక, డిజిటల్ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని మండల విద్యాశాఖ అధికారిణి లలిత కుమారి అన్నారు. శుక్రవారం మండలంలోని దోర్నకంబాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏఐ ఫర్ ఆల్ కంప్యూటర్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు పార్టిసిపేషన్ ధ్రువ పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న పేద విద్యార్థులకు కంప్యూటర్ పరిజ్ఞానాన్ని పెంపొందించడం కోసం దోర్నకంబాల గ్రామానికి చెందిన పూర్వపు విద్యార్థి బైరెడ్డి భాను ప్రకాష్ పాఠశాలకు 10 కంప్యూటర్లను వితరణ చేయడం కాకుండా ఇన్స్ట్రక్టర్ను ఏర్పాటు చేసి విద్యార్థులకు కంప్యూటర్ కోర్స్ నేర్పించడం వల్ల కేంద్ర మానవ వనరుల శాఖ ( విద్యాశాఖ ) ఇంటెల్ కంప్యూటర్ సంస్థ సంయుక్తంగా ఆగస్ట్ 29న నిర్వహించిన ఏఐ ఫర్ ఆల్ కంప్యూటర్ పరీక్షలలో 27 విద్యార్థులు పాల్గొని ఉత్తీర్ణత సాధించడం ఆనందదాయకమన్నారు. కంప్యూటర్ల దాత బైరెడ్డి భాను ప్రకాష్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కష్టపడి చదివి మంచి ఉత్తీర్ణత శాతాన్ని సాధించి, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ప్రధానోపాధ్యాయుడు ధర్మనేని జగదీష్ ప్రసాద్ ఆధ్వర్యంలో కంప్యూటర్ల దాత బైరెడ్డి భాను ప్రకాష్ ను ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. పాఠశాల విద్యార్థులందరికీ విందు భోజనాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి భాస్కర్ బాబు, ఉపాధ్యాయులు రమేష్, పీరయ్య, శ్రీధర్ బాబు, శ్రీనివాసులు, విజయ్ కుమార్, పుష్పలత, జ్యోతి, ఉమాదేవి తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## నల్లపరెడ్డి పల్లి గ్రామంలో వినాయక స్వామి విగ్రహానికి ప్రత్యేక పూజలు

**బంగారుపాళ్యం, మేజర్‌న్యూస్:** తవణంపల్లి మండలంలోని అరగొండ గ్రామపంచాయతీ పరిధిలో నల్లపురెడ్డి పల్లి గ్రామంలో యూత్ ఆధ్వర్యంలో వినాయక స్వామి కి శుక్రవారం పూజలు ఘనముగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ మాట్లాడుతూ, తమ గ్రామంలో వినాయక స్వామి పండుగను ఘనంగా జరుపుకోవడం తమకెంతో ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్ద విలేఖరి బాలయ్య. చంగయ్య. సుకుమార్. వెంకటస్వామి. పట్టాభి. మనీ.



హరి. రాజు వేలు. నాగయ్య. వెంకటేశు. మురగయ్య. శ్రీనివాసులు. గ్రామ పెద్దలు యూత్. ఆకాశ. శశి.. హేమంత్. హరీష్. గౌతమ్. కుట్టి. హేమచంద్ర. సుధీర. శంకర్. యువరాజు. కార్తీక్. వరుణ్. చందు. జగదీష్. కళ్యాణి. సజిత్. భాను. భరత్ తో. కేతన్. మదన్. జగదీష్.. లవన్. పలువురు మూడు రోజులుగా యూత్ వినాయక స్వామి. పూజలు నిర్వహించారు. పలువురు యూత్ ఆదరణలో వినాయక స్వామి పూజలు నిర్వహించారు. అనంతరం వినాయక స్వామి గ్రామంలో ఊరేగింపు కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల పలువురు భక్తులు యువకులు మహిళలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మోటార్ సైకిల్ దొంగల గ్యాంగ్ అరెస్ట్... ఏడు బైక్‌లు స్వాధీనం



**చిత్తూరు (క్రైమ్), మేజర్‌న్యూస్:** చిత్తూరు టౌన్ పరిధిలో కొనసాగుతున్న మోటార్ సైకిల్ దొంగతనాల కేసులను చేధించడంలో పోలీసులు పెద్ద విజయాన్ని సాధించారు. రూ.3.50 లక్షల విలువైన 7 మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకొని, ఇద్దరు ముద్దాయిలను అరెస్ట్ చేశారు. జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు ఆదేశాల మేరకు, సబ్-డివిజనల్ డీఎస్పీ సాయినాథ్ పర్యవేక్షణలో, చిత్తూరు టూటౌన్ సీఐ నెట్టికంటయ్య, వన్‌టౌన్ సీఐ మహేశ్వర, ఎస్ఐ రమేష్ బాబు ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు ఏర్పడి నిఘా పెట్టాయి. ఈ క్రమంలో శుక్రవారం ఉదయం 9:30 గంటలకు చిత్తూరు-తిరుపతి రోడ్డులోని డిఆర్డిఏ కార్యాలయం ఎదుట వాహన తనిఖీలో దొంగలను అదుపులోకి తీసుకున్నారు. విచారణలో వారు మోటార్ సైకిళ్లు దొంగిలించినట్లు అంగీకరించడంతో, మొత్తం 7 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వారు ఏసుదాస్ జయకుమార్ (26), ఆర్.లోకనాథన్ (18), వీరిద్దరూ తమిళనాడు రాష్ట్రం వేలూరు జిల్లా వాసులు. మరో ముద్దాయి సయ్యద్ నస్రుల్లా పరారీలో ఉన్నాడు. రికవరీ అయిన వాహనాలు టీవీఎస్ అపాచీ, బజాజ్ పల్సర్ (2), సుజుకి యాక్సెస్, హోండా డియో, హీరో హెచ్ ఎఫ్ డీలక్స్, హోండా షైన్ మోటార్ సైకిళ్లు. వీటి విలువ సుమారు రూ.3.50 లక్షలుగా అంచనా. అరెస్టు అయిన ముద్దాయిలను రిమాండ్‌కు పంపారు. కేసు చేధనలో ప్రతిభ చూపిన సిబ్బందిని డీఎస్పీ సాయినాథ్ అభినందించారు.



# గోవిందదామంకు విశ్రాంత ఉద్యోగులు అపన్న హస్తం

**2 లక్షల 16 రూపాయల విరాళం ప్రకటన**
**విశ్రాంత ఉద్యోగుల సంఘంకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే పులివర్తి నాని**

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ఆధ్వర్యంలో చంద్రగిరి ప్రజల కోసం నూతనంగా నిర్మిస్తున్న గోవింద దామం నిర్మాణానికి తమ వంతు సహాయంగా విశ్రాంతి ఉద్యోగులు అప్పన్న హస్తం అందించారు. ఎమ్మెల్యే నాని ఇచ్చిన పిలుపుమేరకు విశ్రాంత ఉద్యోగులు ముందుకు వచ్చారు. గోవింద దామం పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. నిర్మాణాలకు సహకరించాలని ఎమ్మెల్యే నాని, గోవింద దామం చైర్మన్ మాజీ జెడటిసి రమేష్ రెడ్డి ఇతర కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు. దీంతో ముందుకు వచ్చిన విశ్రాంత ఉద్యోగులు గోవింద దామం నిర్మాణానికి రెండు లక్షల 16రూపాయలను అందిస్తామని ప్రకటించారు వెంటనే గోవింద ధామంకు ఉద్యోగులు చేరుకున్నారు. ఈ మేరకు జరుగుతున్న పనులను పరిశీలించారు. కైలాస దామం నిర్మాణం, అభివృద్ధికి ముందుకు వచ్చి మా వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపిన విశ్రాంతి ఉద్యోగుల సంఘం. కైలాస దామం అభివృద్ధికి 2 లక్షల 16 రూపాయలను ప్రకటించారు. వెంటనే చెక్కును గోవింద దామం కమిటీ చైర్మన్ రమేష్ రెడ్డి నాగరాజు నాయుడు లకు అందజేశారు. ఈ సందర్భంగా విశ్రాంతి ఉద్యోగుల సంఘంకు ఎమ్మెల్యే పులివర్తి నాని , కైలాస దామం, కమిటీ చైర్మన్ ,సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగులు సంఘం నాయకులు వై చంద్రశేఖర్ రెడ్డి, గురుమూర్తి రెడ్డి, జనార్దన్ రెడ్డి పాల్గొన్నారు.



# తిరుపతిని గ్లోబల్ వెడ్డింగ్ డెస్టినేషన్, మైస్ టూరిజం ప్రాంతంగా అభివృద్ధి చేయాలి

**(మొదటిపేజీ తరువాయి)**

పెట్టుబడి దారులు పెట్టుబడులు పెట్టడానికి రిక్వెస్ట్స్ డిమాండ్స్ వచ్చాయని, దీనికి సంబంధించి జిల్లా యంత్రాంగం నుంచి ల్యాండ్ పూల్‌ని రెడీ చేసుకున్నామన్నారు.



ఏటైప్ ఆఫ్ హెూటెల్స్‌కి ఏటైప్ ఆఫ్ ల్యాండ్ అమ్యూజ్మెంట్ పార్క్స్ పెట్టాలి, కన్వెన్షన్ సెంటర్స్‌కి ఎటు వంటి ల్యాండ్ పెట్టాలి అనేది చాలా ల్యాండ్స్‌ని కూడా గుర్తిం చడం జరిగిందన్నారు. ముఖ్యంగా మనకి తిరుపతి సిటీలో కూడా ఆవిలాల, దామినేడు శెట్టిపల్లి పరిసర ప్రాంతాల లో ఉన్న ల్యాండ్స్‌లో కూడా చాలా గుర్తించడం జరిగిందన్నారు. తిరుపతిలో లెమన్ ట్రీ హెూటల్, కోర్ట్ యార్డ్ మ్యారియాట్, ఒబెరాయ్ త్వరలో ప్రారంభిస్తున్నారని అతి త్వరలోనే మనకి నోవోటెల్ హెూటల్ ఫౌండేషన్ జరగవచ్చునని అన్నారు. తిరుమల, శ్రీకాళహస్తీ, కాణిపాకం, తిరుచానూరు తదితర దేవాలయాలకు దర్శనం కోసం అధిక సంఖ్యలో భక్తులు వస్తుంటారని తిరుపతిలో మనకి స్పిరిచువల్ టూరిజంకి చాలా అవకాశాలు ఉన్నాయని, ఇది ఒక సర్క్యూట్ లో పెట్టుకుంటే ఖచ్చితంగా కూడా మనకి ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. ముఖ్యమంత్రి ఇచ్చిన సూచనలు మేరకు కనీసం 2 నుండి 3 రోజులు తిరుపతిలో బస చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. తిరుపతి/తిరుమలలో పెళ్లి చేసుకోడానికి చాలా మంది ఆసక్తి చూపుతారని టూరిజం డిపార్ట్మెంట్ టిటిడి వాళ్ళతో సమన్వయము చేసుకొని తిరుపతి/తిరుమలని ఒక గ్లోబల్ వెడ్డింగ్ డెస్టినేషన్‌గా చేసినట్లయితే తిరుపతి ఒక మరింత పర్యాటక ప్రాతంగా అభివృద్ధి చెందుతుందన్నారు. మైస్ టూరిజంను తిరుపతి లో అబివృద్ధి చేయడానికి పలు అవకాశాలు ఉన్నాయన్నారు. రానున్న రెండు రోజుల్లో తిరుపతిలో జాతీయ మహిళా సాదికార సదస్సు జరుగుతుందని, ఈ సదస్సులో వివిధ రాష్ట్రాలకు సంబంధించిన ప్రముఖులు పాల్గొననున్నారని దేశంలోనే తిరుపతిలో ఇలాంటి ఒక పెద్ద సదస్సులు జరగడం వలన తిరుపతి లోని హెూటెల్స్ ,కన్వెన్షన్ సెంటర్స్ అండ్ వెడ్డింగ్ హాల్స్ అన్నింటిలో కూడా ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని, పర్యాటకంగా అభివృద్ధి చెందుతున్నారు. తిరుపతి జిల్లాలోని చేనేత వస్త్రాలు, కలంకారి సారీలు, వెంకటగిరి సారీలు, పాపానాయుడు పేట బీట్స్, అన్నింటిని ప్రచారం చేయడం వలన ఆ ప్రాంతాలు మరింత పర్యాతకంగా అభివృద్ధి చేదుతాయన్నారు. పులికాట్, నేలపట్టు పక్షుల సంరక్షణ కేంద్రాలను టూరిజం డెస్టినేషన్‌గా అభివృద్ధి చేయాలన్నారు. తిరుపతి జిల్లాకు 75 కిలోమీటర్ల కోస్తా తీరం ఉందని, తూపలిపల్లెం బీచ్‌లో ఆలివ్ రిడ్లీ తాబేళ్లు గూళ్లు పెడుతున్నాయని, శ్రీహరికోట, షార్‌ను కలుపుతూ ఏరోస్పేస్ టూరిజం అభివృద్ధి చేయవచ్చునన్నారు. ఇస్రో, షార్‌ను సందర్శించడానికి విద్యార్థులకు అనుమతిస్తే ఉపయోగకరంగా ఉంటుందన్నారు. పులికాట్ సరస్సులో ఫ్లెమింగో పక్షులు వస్తున్నాయని, ప్రముఖ పర్యాటక ప్రాంతాలలో జలపాతాలు కలవని వాటిని కూడా ప్రోత్సహించాలని చూస్తున్నామన్నారు. తిరుపతి ఎమ్మెల్యే మాట్లాడుతూ తిరుపతి చుటుపక్కల ప్రాంతాల్లో టెంపుల్ టూరిజంతో పాటు, ఎకో టూరిజం, మైస్‌టూరిజం అభివృద్ధికి రూట్ మ్యాప్ రూపొందించాల్సిన అవసరముందని మంత్రి కందుల దుర్గేష్ దృష్టికి తీసుకొచ్చారు. మెగాస్టార్ చిరంజీవి ప్రాతినిత్యం వహించిన తిరుపతిని అన్నివిధాల అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లు కట్టుబడి ఉన్నట్లు చెప్పారు. సూళ్ళురుపేట ఎమ్మెల్యే మాట్లాడుతూ తిరుపతి జిల్లా సూళ్ళురుపేట నియోజకవర్గంలో ఉన్న పులికాట్ సరస్సు, గత ఏడాది ఫ్లెమింగో ఫెస్టివల్‌ను, ఇరకం దీవిని పర్యాటక మంత్రి కందుల దుర్గేష్ పరిశీలించి ఆ ప్రాంతలు పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి



చెందేల కలెక్టర్‌కు పలు సూచనలు ఇచ్చారన్నారు. బి.వి పాలెం దగ్గర బోట్స్ ఫెసిలిటీ ఉందని అక్కడ రిసార్ట్స్ ఏర్పాటు చేయడం కోసం అన్ని ప్రణాళికలు తయారు చేసి ముందుకు తీసుకెలుతున్నామన్నారు. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ తిరుపతి జిల్లాలో టూరిస్ట్ హబ్‌గా శ్రీకాళ హస్తిని ప్రథమస్థానంలో నిలుపుతామన్నారు. శ్రీకాళహస్తి ఆలయము గుడిమల్లం ఆలయాన్ని అనుసంధానిస్తూ పలుఅభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామన్నారు. శ్రీకాళహస్తిని భవిష్యత్తులో పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసేలా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని అన్నారు. యాదవ కార్పొరేషన్ చైర్మన్ మాట్లాడుతూ విశాఖపట్నం, విజయవాడ పలు ప్రాంతాలలో టూరిజంలో జరుగుతున్న అభివృద్ధి తిరుపతికి వచ్చేసరికి ఎందుకు వెనకబడుతున్నామని ఆలోచించి గతంలో తిరుపతి అర్బన్ డెవలప్మెంట్ చైర్మన్ ఉన్నప్పుడు మాస్టర్ ప్లాన్ రూపొందించామన్నారు. హ్యాండి క్రాఫ్ట్స్ చైర్మన్ మాట్లాడుతూ తిరుపతిలోని స్వామీ వారి దర్శనానికి వచ్చు భక్తులను యాత్రికులుగా మార్చగలిగితే పర్యాటకంగా తిరుపతిని మరింత అభివృద్ధి చేయవచ్చునని అందులో భాగంగా దర్శనానికి వచ్చు భక్తులు బస చేయడానికి హెూమ్ స్టే, హెూటళ్ళను పెంచి తద్వారా వసతి కల్పించాలన్నారు. హ్యాండీ క్రాఫ్ట్స్ మాదవమాల, వెంకటగిరి, కుప్పం, కలంకారీ, నారాయణవనం తదితర ప్రాంతాలను పర్యటించేల ప్రమోట్ చేయడం వలన చేనేత రంగంతోపాటు పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందుతున్నారు. గ్రీన్ అండ్ బ్యుటిఫికేషన్ చైర్మన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, నారా లోకేశ్ ఈ రాష్ట్రాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేయాలనీ కృషి చేస్తున్నారన్నారు. తిరుపతి ప్రజలు, యువత అందరూ అవకాశాలను ప్రభుత్వ అందిస్తున్న సహాయ సహకారాలను అందిపుచ్చుకుని ముందుకెళ్లాలన్నారు. తిరుపతి నగరం ప్రపంచ వ్యాప్తంగా ఆద్యాత్మికంగా ఎదుగుతూ ఉందని ఆ దిశగా పర్యాటక రంగంలో కూడా ముందుకెలుతుందన్నారు. పిపిపి మోడల్‌లో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసె దిశగా ఈ కార్యక్రమాన్ని తిరుపతిలో నిర్వహించుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టూరిజం ఆర్.డి రమణ ప్రసాద్, జిల్లా టూరిజం అధికారి జనార్ధన రెడ్డి, ఇన్వెస్టర్లు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో చిత్తూరు జిల్లాలోని కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.
పూతలపట్టు నియోజకవర్గం :
1.బంగారుపాళ్యం, 2.పూతలపట్టు
కుప్పం నియోజకవర్గం :
1. రామకుప్పం.
పలమనేరు నియోజకవర్గం :
1.గంగవరం, 2.బైరెడ్డిపల్లి
గంగాధర నెల్లూరు నియోజకవర్గం :
1.గంగాధర నెల్లూరు
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116

# రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతకు ఘన సన్మానం



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్ :** తొట్టంబేడు మండలం దిగువ సాంబయ్యపాలెంలో ఫౌండేషన్ స్కూల్లో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు కయ్యూరు బాలసుబ్రమణ్యంకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ఇచ్చిన నేపథ్యంలో శ్రీకాళహస్తి నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ బాల సుబ్రహ్మణ్యం ఉపాధ్యాయులు గానే కాక కవిగా, రచయితగా, మిమిక్రీ కళాకారులుగా, విద్యార్థులకు చేరువై సరళీకృతమైనటువంటి పద్ధతిలో విద్యను అందించడంలో వారు ఎనలేని కృషి చేస్తున్నారని వారిని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, శ్రీకాళహస్తి పట్టణ యువజన అధ్యక్షులు ఆంటోనీ, బాలాజీ, అరుణ్, మహేష్, చిరంజీవి, అల్లావుద్దీన్, జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

# సోనికా బొడ్కేకు డాక్టరేట్



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం న్యాయ శాస్త్ర విభాగపు పరిశోధక విద్యార్థిని సోనికా బొడ్కేకు డాక్టరేట్ ప్రధానం చేసినట్లు డీన్ ఆఫ్ ఎక్సమినేషన్స్ ఆచార్య అనురాధ ఒక ప్రకటనలో తెలిపారు. ఈమె న్యాయ శాస్త్ర విభాగపు అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.ఎ.జి.ఇందిరా ప్రియదర్శిని పర్యవేక్షణలో "లీగల్ పర్స్పెక్టివ్స్ ఆఫ్ మనీ లాండరింగ్ ఇన్ ఇండియా" అనే అంశంపై పరిశోధన గ్రంథాన్ని సమర్పించారు. అందుకుగాను ఆమెకు డాక్టరేట్ ప్రధానం చేసినట్లు పేర్కొన్నారు.

# కృష్ణారెడ్డికి మాజీ ఎమ్మెల్యే బియ్యపు సంతాపం



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని 33 వ వార్డుకు చెందిన రేణిగుంట కృష్ణారెడ్డి ఆకస్మిక మృతి చెందారు. వారి పార్థివ దేహానికి మాజీ శాసన సభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల అధ్యక్షుడు చెవిరెడ్డి మధుసూదన్ రెడ్డి, 33వార్డు ఇంచార్జి జైకృష్ణా రెడ్డి, భరత్ కుమార్ రెడ్డి, శరవణ రెడ్డి, మున్నా స్వామి, శంకర్, ఆర్కాడు శంకర్, మున్నా రాయల్, డిల్లీ బాబు,బాబు, ప్రేమ్, ఆక్షిక్ తదితరులు పాల్గొన్నారు.

# కార్వేటి నగరంలో ఘనంగా కళా ఉత్సవం-2025



**కార్వేటి నగరం (మేజర్ న్యూస్):** కార్వేటి నగరంలో ఉన్న జిల్లా విద్యా శిక్షణ సంస్థ డైట్ లో సెప్టెంబర్ 11, 12 తేదీల్లో జిల్లా స్థాయి కళా ఉత్సవం 2025 ఘనంగా నిర్వహించబడింది. విద్యార్థుల ప్రతిభను ప్రతిబింబించే సాంస్కృతిక కార్యక్రమాలతో ఉత్సవం బహుమతి పంపిణీతో విజయవంతమైంది.12 విభాగాల్లో గెలుపొందిన విద్యార్థులు త్వరలో జరగనున్న రాష్ట్రస్థాయి కళా ఉత్సవ పోటీలలో జిల్లా తరఫున పాల్గొననున్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రిన్సిపాల్ దామోదరన్ రావు, ఎంఈఓ విజయ్ కుమార్, నోడల్ ఆఫీసర్లు రంజిత్ కుమార్, సైలజ రాణి, సూపరింటెండెంట్ కృపావతి, మోహన్ రెడ్డి, డాక్టర్ హేమలత, కె.సి. నీరజ పాల్గొన్నారు. విద్యార్థుల ప్రతిభను అభినందించిన అధికారులు, రాష్ట్రస్థాయిలో కూడా జిల్లా పేరు ప్రఖ్యాతులు పొందేలా కృషి చేయాలని సూచించారు.

# ద్రౌపతి సమేత ధర్మరాజు ఆలయంలో ప్రత్యేక పూజలు



**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటినగరంలో వెలసిన ద్రౌపతి సమేత ధర్మరాజుల ఆలయంలో శుక్రవారం ఉదయం ఆలయంలో స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాలు పెరుగు తేనె హరిద్రవం చందనం పసుపు తో కూడిన అభిషేకం నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద రాహుకాలం పూజలు, కుంకుమార్చన నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు రవి యాదవ్, ప్రధాన కార్యదర్శి గౌతమ్ రాజు, ఉపాధ్యక్షులు రవి రెడ్డి, కోశాధికారి లక్ష్మీపతి మొదలియార్, ఉప కోశాధికారి సాయి రాయల్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# లోక్ సభ స్పీకర్ ఆలోచనతో కొత్త ఒరవడికి శ్రీకారం

**- మొట్టమొదటి సారిగా తిరుపతి జిల్లాలో ఈ నెల 14,15 న 'మహిళా సాధికారతపై పార్లమెంటు శాసనసభ కమిటీల జాతీయ సదస్సు నిర్వహణ**

**- ఆంధ్రప్రదేశ్ శాసన వ్యవస్థ సెక్రటరీ జనరల్ ప్రసన్న కుమార్ సూర్య దేవర**



**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్ :** లోక్ సభ స్పీకర్ ఆలోచనతో కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టడం జరిగిందని ఆంధ్రప్రదేశ్ శాసన వ్యవస్థ సెక్రటరీ జనరల్ ప్రసన్న కుమార్ సూర్య దేవర తెలిపారు. తిరుపతి జిల్లాలో ఈ నెల 14,15 న "మహిళా సాధికారతపై పార్లమెంటు శాసనసభ కమిటీల జాతీయ సదస్సు" నిర్వహణపై స్థానిక రాహుల్ కన్వెన్షన్ సెంటర్ నందు శుక్రవారం మధ్యాహ్నం పాత్రికేయులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ శాసన వ్యవస్థ సెక్రటరీ జనరల్ పాత్రికేయులతో మాట్లాడుతూ పార్లమెంటులో మహిళా స్వశక్తీకరణ కమిటీ ఒక జాయింట్ కమిటీ అని, ఇందులో 20 మంది లోక్ సభ సభ్యులు 10 మంది రాజ్యసభ సభ్యులు ఉంటారన్నారు. సాధారణంగా లోక్ సభ సభ్యుల్లో ఒకరు కమిటీకి ఛైర్ పర్సన్ గా ఉంటారని, ప్రస్తుతం పురందేశ్వరి ఈ కమిటీకి చైర్పర్సన్ గా వ్యవహరిస్తున్నారన్నారు. ఇటువంటి కమిటీలే అనేక రాష్ట్రాల శాసనసభల్లో, శాసనమండలిలో ఉంటాయన్నారు. మన రాష్ట్రంలో కూడా ఇది ఒక సంయుక్త కమిటీ, ముగ్గురు శాసన మండలి సభ్యులు, తొమ్మిది మంది శాసనసభ్యులతో పాటు, మన రాష్ట్రంలో సంయుక్త కమిటీ గౌరు చరితా రెడ్డి చైర్పర్సన్ గా వ్యవహరిస్తారన్నారు. ఇలానే అనేక రాష్ట్రాల్లో శాసనసభల్లో కమిటీ ఉన్నాయన్నారు గతంలో ఏ కమిటీకి ఆకమిటీ ఏరాష్ట్రానికి ఆరాష్ట్రం తమంత తాముగా పని చేసుకుంటూ ఉండేదని, మిగతా రాష్ట్రాల్లో కమిటీలు ఎలా పనిచేస్తున్నాయని ఎప్పుడన్నా ఈ కమిటీ వేరే రాష్ట్రంలో పర్యటనకువెళ్లి అక్కడ జరుగు విషయాలను తెలుసుకునేవారన్నారు. ఆ రాష్ట్రం లో జరుగు కమిటీలలో వాళ్ళు అవకాశం ఇస్తే చర్చించి వాటిపై అవగాహన కల్పించుకోవడం జరుగుతుందన్నారు. ఈ లోపాన్ని పూరించడానికి లోక్ సభ స్పీకర్ ఈ సంవత్సరం కొత్తగా ఒక ఒరవడి మొదలెట్టారన్నారు. దేశంలో ఉన్న అన్ని కమిటీల్లో ఒకొక్క సబ్జెక్ట్ మీద ఒక రాష్ట్రంలో సమావేశపరిచి వాళ్లతో కలిసి చర్చించి ఒకరి నుంచి ఒకరు నేర్చుకునే అవకాశం కల్పిస్తున్నారన్నారు. ఈ క్రమంలో మొట్ట మొదటి 2 నెలల క్రితం ఎస్టిమేట్ కమిటీ మీటింగ్ మహారాష్ట్ర లో గతనెలలో ఎస్.సి, ఎస్.టి కమిటీ మీటింగ్ భువనేశ్వర్లో జరిగిందని, ఈ క్రమంలో మూడవ సమావేశం మహిళా స్వశక్తీకరణ, మహిళా కమిటీల సంక్షేమ సమావేశం మన రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితుల మధ్య జరగాలని, రాష్ట్ర ముఖ్యమంత్రిని సంప్రదించి ముఖ్యమంత్రి ప్రోద్బలంతో, ప్రోత్సాహంతో లోక్‌సభ ఆమోదం తెలిపిందన్నారు. లోక్ సభ మార్గదర్శకత్వంలో రెండు రోజుల పాటు సభలు నిర్వహించడం జరుగుతుందని, లోక్ సభ స్పీకర్ స్వయంగా ప్రారంభ సమావేశానికి, ముగింపు సమావేశానికి అధ్యక్షత వహిస్తారని, రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ కూడా ఈ కార్యక్రమానికి హాజరవుతారని, మన రాష్ట్రం నుండి మొదటి రోజు 14 వ తారీకు ఉదయం 10:30 కి సమావేశం ప్రారంభమౌతుందన్నారు. ఈ కార్యక్రమానికి లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరి వంశ్, శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణం రాజు, రాష్ట్ర మంత్రులు, జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్, లోక సభ కమిటీ చైర్పర్సన్ పురందేశ్వరి, మన రాష్ట్ర కమిటీ చైర్పర్సన్ గా గౌరు చరితారెడ్డి వీరందరూ వేదిక పైనుండి ప్రారంభ సమావేశాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. లోక్ సభ స్పీకర్ ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించి ప్రారంభోపన్యాసం చేస్తారన్నారు. అందరివీ క్లుప్తంగా ప్రసంగాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి ముఖ్య అతిథిగా హాజరవుతారన్నారు. వచ్చిన అతిథుల గౌరవార్థం ఇదే ప్రాంగణంలో ముఖ్యమంత్రి అతిథులకు మధ్యాహ్నం విందు ఏర్పాటు చేస్తున్నారన్నారు. ఇదే ప్రాంగణంలో మధ్యాహ్నం ప్రిలిమినరీ సెషన్స్ ఉంటాయని, ఒక రెండు మూడు థీమ్స్ మీద కూలంకషంగా చర్చిస్తారన్నారు. దేశ వ్యాప్తంగా ప్రతి రాష్ట్రం నుండి మొత్తము కమిటీలు హాజరవ్వడం సాధ్యం కానందున, ప్రతి కమిటీ నుంచి ప్రతి రాష్ట్రం నుంచి నలుగురు సభ్యులు ఒక చైర్పర్సన్ చొప్పున నామినేట్ చేయాలని స్పీకర్ తెలిపారన్నారు. ఆయా రాష్ట్రాలనుండి పాల్గొనే సభ్యులందరూ కూర్చుని ప్లీనరీలో థీమ్స్ మీద చర్చించి చివరికి ముగింపులో 15 తారీకు ఒక తీర్మానాన్ని ఆమోదించే అవకాశం ఉందన్నారు. 15వ తారీకు ఉదయం ముగింపు సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర గవర్నర్ హాజరౌతారన్నారు. కార్యక్రమం అనంతరం అతిథులందరినీ ముగింపు సమావేశం తర్వాత శ్రీ కాళహస్తి దర్శనం కొరకు తీసుకుని వెళ్ళే ఆలోచనలో ఉన్నామన్నారు. కార్యక్రమాన్ని అందరి సహకారంతో విజయవంతం చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు.

# బి.సి.ఎన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దుస్తులు వితరణ




కుప్పం,మేజర్ న్యూస్: చిత్తూరు జిల్లా జూనియర్స్ షూటింగ్ బాల్ బాలురు మరియు బాలికల జట్లకు 20 వేల విలువగల క్రీడా దుస్తులు బిసిఎన్ చారిటబుల్ ట్రస్ట్, లయన్స్ క్లబ్ ఆఫ్ కుప్పం వారియర్స్ చే వితరణ చేయడం జరిగింది. ఇటీవలే ఎంపికైన చిత్తూరు జిల్లా జూనియర్స్ షూటింగ్ బాల్ బాలురు మరియు బాలికలు, నెల్లూరు లో జరగబోయే రాష్ట్ర స్థాయి ఛాంపియన్ షిప్ లో పాల్గొంటారు. ఈ సందర్భంగా కుప్పం ఇంజనీరింగ్ కాలేజీ వైస్ చైర్మన్ డా. సునీల్ రాజ్ మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించడమే మా ఉద్దేశమని తెలిపారు. చిత్తూరు జిల్లా షూటింగ్ బాల్ చైర్మన్ మహేష్ మాట్లాడుతూ ఇలాంటి ప్రోత్సాహాలను క్రీడాకారులు అందిపుచ్చుకొని క్రీడలో బాగా రాణించాలని ,అదేవిదంగా ఎల్లపుడు క్రీడాకారులకు సహాయం అందిస్తున్న డా. సునీల్ రాజ్ కి ధన్యవాదాలు తెలియజేసారు.ఈ కార్యక్రమానికి ఇంజనీరింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్ సుధాకర్ బాబు , హెచ్ ఓ డి కోదండరాం, ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్ మాధవన్ ,పి ఆర్ ఓ ప్రవీణ్ , గంగాధర్ ,పి ఈ టి లు వేణు,జబీర్ ,స్వాతి , సంధ్య మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# దేశ ఐక్యతకు మూలం హిందీ భాష

**- ప్రధానోపాధ్యాయులు నాధముని రెడ్డి**

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** మన దేశ ప్రజల ఐక్యతకు మూలాధారం జాతీయ రాజ భాష హిందీ అని డి.ఎం.పురం ఉన్నత పాఠశాల హెచ్.ఎం నాధముని రెడ్డి తెలిపారు.సెప్టెంబర్ 14 ఆదివారం జాతీయ బాషా హిందీ దినోత్సవం పురస్కరించుకుని శుక్రవారం పాఠశాలలో ముందస్తుగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. హిందీ ఉపాధ్యాయిని మాలతి హిందీ భాష ఆవశ్యకతను, ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. విద్యార్థినీ విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయిలో హిందీ భాష ఆవశ్యకత పై వ్యాసరచన,వక్తృత్వ మరియు డ్రాయింగ్ పోటీలు నిర్వహించి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందించారు.విద్యార్థులు హిందీ దివస్ స్వర వర్ణమాల వృక్షాన్ని చిత్రించి రంగులతో అలంకరించి వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.మహిత విద్యార్థిని స్వర మాల ధరించి దోహాలు చెబుతూ మీరాబాయి లాగా చేసిన నృత్యం అలరించింది. కార్యక్రమంలో హిందీ ఉపాధ్యాయిని మాలతి, బొజ్జా రాములు, డిల్లీ బాబు, రంజిత్ కుమార్, రాములు, విద్యార్థులు పాల్గొన్నారు.



## విరామమెరుగని నిత్య శ్రామికుడు సీతారాం ఏచూరి

**గూడూరు, మేజర్‌న్యూస్:** కామ్రేడ్ సీతారాం ఏచూరి మొదటి వర్ధంతి సి.పి.యం పార్టీ కార్యాలయంలో డివిజన్ ప్రాంతీయ కార్యదర్శి జోగిశివకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. శుక్రవారం నిర్వహించిన వర్ధంతి సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన విచ్చేసిన జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు, కామ్రేడ్ సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కామ్రేడ్ సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సభలో ఆయన మాట్లాడుతూ విరామ మెరుగని, నిత్య శ్రామికుడు, పార్లమెంటేరియన్, ఉత్తమ భాషా కోవిదుడు, వామపక్ష వాది అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు సీనియర్ నాయకులు టి వెంకటరామిరెడ్డి, (ఎల్ఐసి) ఐసిఈయు సెక్రెటరీ ఎం శివకుమార్, సిఐటియు పట్టణ ప్రధాన కార్యదర్శి బివి రమణయ్య, ఆర్టీసీ జి.వి రమణయ్య, కెవిపిఎస్ నాయకులు అడపాల ప్రసాద్, ఎంబేటి చంద్రయ్య, భవన నిర్మాణ సంఘం సీనియర్ నాయకులు పుట్టా శంకరయ్య, ఆటో సంఘం నాయకులు వి.భాస్కర్ రెడ్డి, శ్రీనివాసులు, రఫీ, ఎస్కే.మున్న, ఎస్.డి.రఫీ, గండికోట మధు, గుర్రం రమనయ్య, బి.చంద్రయ్య బి.నారాయణ పాల్గొన్నారు.




## పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలి

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని, పెండింగ్‌లో ఉన్న6400 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పిడిఎస్‌యు) ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీకాళహస్తిలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి పిడియస్‌యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.వినోద్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న 6400 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలు విడుదల చేయాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్, కాస్మోటిక్ చార్జీలును పెంచాలని, సంక్షేమ వసతి గృహాల్లో ఖాళీగా ఉన్న కుక్, కమాటి, వాచ్మెన్ పోస్టులను భర్తీ చేయాలని, పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఉన్నత విద్యను దూరం చేసే జీవో నెంబర్ 77ను రద్దు చేయాలని, ప్రభుత్వ జూనియర్ ,డిగ్రీ కళాశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని, సింగల్ మేజర్ విధానాన్ని రద్దు చేయాలని, రాష్ట్రంలో 10 మెడికల్ కళాశాలని ప్రైవేటీకరించే కుట్రలను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎస్.కె.జాకీర్ ,సమీర్, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.




## పారిశుధ్యంపై దృష్టి సారించాలి

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** పారిశుధ్యంపై పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక దృష్టిని సారించాలని డివిల్పిఓ రవికుమార్ ఆదేశించారు. శుక్రవారం వెదురు కుప్పం మండలం పచ్చికాపలంలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను ఆయన తనిఖీ చేశారు. ఈ క్రమంలో ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పేరుకుపోయిన చెత్తను సేకరించి డంపింగ్ యార్డులకు తరలించాలని సూచించారు. కార్యక్రమంలో డిడిఓ వెంకటేష్, హరిత రాయబారులు పాల్గొన్నారు.



## వైష్ణవీ దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు



**చౌడేపల్లి రూరల్ మేజర్ న్యూస్:** మండలంలోని పుదిపట్లలో వెలసివున్న వైష్ణవీ దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అర్చకురాలు శ్రావణి ఉదయాన్నే ఆలయం లోని ఆంజనేయ స్వామి వారిని,వైష్ణవి దేవి అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పంచామృతాభిషేకాలు చేశారు.అశేష సంఖ్య లో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.ఆమ్మవారిని దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలమ నిర్మాణ దాత వినోద్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

## కందుల దుర్గేష్‌ని కలిసిన అంజూరు చక్రధర్

**బుచ్చినాయుడు కండ్రిగ మేజర్ న్యూస్:**

తిరుపతిలో రీజనల్ టూరిజం ఇన్వెస్టర్‌ల సమావేశంనకు విచ్చేసిన సినిమాట్రోగ్రఫీ మరియు సాంస్కృతిక టూరిజం శాఖ జనసేనపార్టీ రాష్ట్ర మంత్రి వర్యులు కందుల దుర్గేశ్ ని గ్రాడ్ రిడ్జ్ హటల్ నందు జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి అంజూరు చక్రధర్ మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది.



# యూరియా కోసం రైతుల పడిగాపులు

**చౌడేపల్లి రూరల్, మేజర్‌న్యూస్:** అన్నదాత సుఖీభవ అన్నారు పెద్దలు అయితే ఈ మాటగా తూతూ మంత్రంగా పనిచేస్తుంది.ఈ నేపథ్యంలో యూరియా సరఫరా తక్కువగా ఉండడంతో రైతులు ఉదయం నుండి సాయంకాలం ఆరు గంటల వరకు క్యూకట్టి కట్టి అలసి పోయారు. గత వారంలో సుమారు 81 టన్నుల యూరియా మండలానికి వచ్చింది. అది మొత్తం అయిపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని త్వరగా యూరియా తెప్పిస్తామని వ్యవసాయాధికారి మోహన్ తెలియజేశారు. అందుకోసరమే మండలానికి యూరియా తెప్పించడం జరిగిందన్నారు. ఐతే మండల కేంద్రంలో వ్యవసాయ కార్యాలయ ఆవరణంలో, పుడమి ఫర్టిలైజర్ వద్ద, గ్రోమోర్ ఫర్టిలైజర్ వద్ద రైతులు ఉదయం ఏడుగంటల నుండి పడిగాపులు గాసారు. ఉదయం నుండి తిండినీళ్ళు లేక అవస్థలు పడ్డారు. ఎన్ని అవస్థలు పడినా కనీసం ఒకటైనా యూరియా మూట దొరికినదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఐతే వ్యవసాయ కార్యాలయం వద్ద సాయంత్రం ఆరున్నర గంటలైనా క్యూలైన్లు తగ్గలేదు. కావున సంబందిత అధికారులు వెంటనే మండల స్థాయిలో యూరియాను స్టాకు ఉండేటట్లుగా చర్యలు తీసుకోవాలని రైతులు అన్నారు.






## డిసిసిబి అవకతవకలపై అందిన నివేదిక

**చిత్తూరు ప్రతినిధి మేజర్ న్యూస్ :** జిల్లా సహకార కేంద్ర బ్యాంకులో చోటు చేసుకున్న అవకతోకలపై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు



ఏపీసిఎస్ చట్టం 1964 సెక్షన్ 51 కింద విచారణ చేపట్టబడింది. విచారణ అధికారిగా జిల్లా రెవెన్యూ అధికారిని నియమించారు. ఈ మేరకు జిల్లా సహకార బ్యాంకులో చోటుచేసుకున్న అవినీతి అక్రమాలపై విచారణ నిర్వహించిన డిఆర్ఓ నివేదికను జిల్లా సహకార కేంద్ర బ్యాంకుకు సమర్పించారు. ఈ నివేదికపై శుక్రవారం జిల్లా సహకార కేంద్ర బ్యాంకు కార్యాలయంలో ప్రత్యేక మహాజనసభ నిర్వహించారు. జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ చైర్మన్ అమాస రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ సహకార కేంద్ర బ్యాంకులో వివిధ రకాల రుణాలను విస్తృతంగా అర్హులైన వారికి అందించాలని సూచించారు. బ్యాంకు బాధ్యతాయుతంగా పారదర్శకంగా వ్యవహరించాలని తెలిపారు. బ్యాంకు అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. సహకార కేంద్ర బ్యాంకులో చోటు చేసుకున్న ఆవకతోకలపై అందిన నివేదికపై మహాజనసభలో చర్చించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారిని లక్ష్మీ, బ్యాంకు ముఖ్య కార్యా నిర్వహణ అధికారి శంకర్ బాబు, బ్యాంకు అధికారులు, సింగిల్ విండో అధ్యక్షులు, సిబ్బంది పాల్గొన్నారు.

## స్పీడ్ బ్రేకర్ పై స్పీడు పెంచిన ఘనుడు

**చౌడేపల్లి రూరల్ మేజర్‌న్యూస్:** మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం బోయకొండ గంగమ్మ దేవస్థానంకు శుక్రవారం చిత్తూరు జిల్లా ఐరాల మండలం జంగాలపల్లి నుండి భక్తులు వివిధ వాహనాల్లో వచ్చారు. అమ్మవారి దర్శనం చేసుకున్న అనంతరం తీరుగు ప్రయాణంలో కుమార్ అనే వ్యక్తి కొలింపల్లి క్రాస్ వద్ద గల స్పీడ్ బ్రేకర్ పై ద్విచక్ర వాహనం అదుపుతప్పి బోల్తా కొట్టిన సంఘటనలో కుమార్ అనే వ్యక్తి గాయాల పాలుఅయ్యాడు. ప్రత్యక్ష సాక్షుల కథనం మేరకు అతివేగంగా ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ, పాదచాలను భయభ్రాంతులకు గురి చేస్తూ ద్విచక్ర వాహనం నడిపాడని వారు తెలియజేశారు. అందరూ చూస్తుండగానే స్పీడ్ బ్రేకర్ పైన స్పీడ్ గా వెళ్ళి బోల్తా పడ్డాడని వారు తెలియజేశారు.ఇది గమనించిన స్థానికులు వెంటనే అతని బంధువులకు సమాచారం అందించి అతనిని చౌడేపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం అతనిని చిత్తూరు ఆసుపత్రికి తరలించారు.



# సీతారామ ఏచూరికి ఘన నివాళులు

**నాయుడుపేట, మేజర్ న్యూస్:** నాయుడుపేట పట్టణంలోని కామ్రేడ్ వెదనపర్తి సుందర్ రామిరెడ్డి భవన్ సిఐటియు కార్యాలయంలో కామ్రేడ్ సీతారామ ఏచూరి ప్రథమ వర్ధంతి సందర్భంగా సిపిఎం నాయకులు శుక్రవారం సాయంత్రం నివాళులర్పించారు. సిపిఎం తిరుపతి జిల్లా కార్యదర్శి వందవాసి. నాగరాజు పాల్గొన్నారు ఆయన చిత్రపటానికి పూల మాల వేసి అందరూ నివాళులు అర్పించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు మాట్లాడుతూ సీతారాం ఏచూరి బడుగు బలహీన వర్గాల పేద ప్రజల అనేక రకాల సమస్యలపై అలుపెరగని పోరాటాలు చేశారని కేంద్రంలో బిజెపి పార్టీ అధికారంలోకి వచ్చి కార్మికులపై వ్యతిరేక చట్టాల ను తీసుకు వస్తున్నారని వ్యవసాయ కార్మికులకు గిట్టుబాటు ధర కల్పించాలని పార్లమెంటులో మాట్లాడిన ఏకైక వ్యక్తి సీతారామ ఏచూరి దేశ ప్రజలందరూ సమానమేనని కుల,మత విభేదాలు లేని సమ సమాజం కోసం ఎన్నో అలుపెరగని పోరాటాలు చేసి అందరూ సమానమని చాటిచెప్పిన వ్యక్తి అయన సమాజ శ్రేయస్సు కోసం ఎన్నో త్యాగాలు చేసిన మహనీయుడు సీతారామ ఏచూరి అన్నారు అంతటి మహనీయుని కోల్పోవడం దేశ ప్రజలకు తీరని లోటని ఆయన అస్తమయంతో వక్కింత బలం కోల్పోయినప్పటికీ ఆయన స్ఫూర్తితో ఎంతోమంది నడుస్తున్నారని అలాంటి మహనీయులకు నివాళులర్పించుకోవడం మనందరి అదృష్టం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు శివకవి. ముకుందా, ఎస్.మహేష్ బాబు, బి.వీరస్వామి, సిఐటియు నాయకులు ఎన్.శ్యామలమ్మ, కె.విజయమ్మ, ఎస్.కె.కాలేషా, శీనయ్య, మస్తాన్ రెడ్డి, రాణమ్మ పాల్గొన్నారు.

